వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 21, సెప్టెంబర్ 2024
16 పేజీలు

## అధికారులు రికార్డుల పత్రాల అప్‌లోడ్‌ను వేగవంతం చేయాలి




జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

16లో..




- రూ.788 కోట్లు కార్మికులకు చెల్లింపు
- కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5 వేలు చెల్లింపు
- దసరాలోపు చెల్లించుటకు నిర్ణయం
- హర్షం వ్యక్తం చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

# గని కార్మికులకు 33 శాతం లాభాల వాటా





**భూపాలపల్లి, ప్రభాతవార్త:** సింగరేణి యాజమాన్యం గత ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన లాభాలలో 33 శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని నిర్ణయించింది. సింగరేణి చరిత్రలో మొదటి సారిగా గత కొన్నేళ్ల నుండి బొగ్గు ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో సైతం వాటాను ఇవ్వాలని డిమాండ్ చేస్తుండగా ఎట్టకేటకు ఈసారి వారికి రూ.5 వేల చొప్పున చెల్లించాలని యాజమాన్యం నిర్ణయం తీసుకున్నది. 2023క్ష24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ 70.02 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి37500 కోట్ల టర్నోవర్‌తో 2388 కోట్ల నిఖర లాభాలను సాధించింది.

2 లో..

- దుర్గం గుట్టను సందర్శించిన జిల్లా కలెక్టర్...
- దుర్గం గుట్ట విశిష్టతను కలెక్టర్ కి తెలిపిన అటవీశాఖ అధికారి...

2 లో..



# పర్యాటక సొగసులకు ముందడుగు

**గోవిందరావుపేట,ప్రభాత వార్త :** ప్రకృతి వరప్రసాధిత.. పర్యాటక వనరుల ఖిల్లా... ములుగు జిల్లాకి పర్యాటక సొగసులొద్దడానికి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ముందడుగు వేశారు. రామప్ప, లక్నవరం, బొగత జలపాతలతో పాటు జిల్లాలో పెట్టని కోటలవలె అనేక వృక్ష సంపదతో అలరారుతున్న కొండ గుట్టలపై నాడు కాకతీయులు కట్టిన అపూర్వ కట్టడాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ పచ్చని అడవుల మధ్య నడుచుకుంటూ, వాగు వంకల సెలయేలను దాటుకుంటూ, పైరగాలులను ఆస్వాదిస్తూ, పక్షుల కిలకిల రావాల నడుమ దట్టమైన అటవీ ప్రాంతంలో దుర్గం గుట్ట పై ఉన్న కాకతీయుల భారీ రాతి కట్టడాల సందర్శనకు వెళ్లారు.

# రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలి



జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మరిపెడ,ప్రభాతవార్త:** ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యసిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ వసతిగృహం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన అందించాలని మెనూ ప్రకారం భోజనం వసతి కల్పించాలన్నారు.

16లో..

# గని కార్మికులకు 33 శాతం లాభాల వాటా

మొదటిపేజీ తరువాయి

అందులో నుండి 33 శాతం అనగా రూ.788 కోట్లు చెల్లించనుండగా ఒక్కో కార్మికునికి 190000 గరిష్టంగా అందనున్నాయి. అంతే కాకుండా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు తొలిసారిగా ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున అందజేయనున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, సింగరేణి సీఎండీ ఎన్ బలరాం, ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ బి జనక్‌ప్రసాద్, కోల్‌బెల్ట్ ప్రాంత ఎంఎల్ఎలు హాజరు కాగా సీఎం లాభాల వాటాపై ప్రకటన చేశారు. లాభాల వాటాను సింగరేణి కార్మికులకు దసరా పండుగలోపు చెల్లించాలని సింగరేణి సీఎండీ ఎన్ బలరాంను ఆదేశించారు. అంతే కాకుండా కార్మికుల సమిష్టి కృషితో నిర్దేశిత లక్ష్యంను గత ఆర్థిక సంవత్సరంలో చేరినందున వాటాను అందజేయటం జరుగుతుందన్నారు. కార్మికుల కోసం నూతన క్వార్టర్స్ నిర్మాణం, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ప్రజాపాలనలో కార్మికుల కోసం కోటి రూపాయల ప్రమాద భీమా వచ్చిన నెలల వ్యవధిలో ప్రకటించి కార్మికుల కోసం పనిచేసే ప్రభుత్వంగా పేరు పొందిందని అన్నారు.

**కార్మిక సంఘాల హర్షం...**

సింగరేణి కార్మికులకు యాజమాన్యం 33 శాతం వాటాను చెల్లించుటకు నిర్ణయం తీసుకోవటం పట్ల పలు కార్మిక సంఘాలు తమదంటే తమదే విజయమని ప్రకటనలు విడుదల చేస్తున్నాయి. సింగరేణి కార్మికులకు లాభాల నుండి వాటాను ప్రకటించాలని నిరసన కార్యక్రమాలను చేపట్టినందున దిగివచ్చిన యాజమాన్యం ఎట్టకేలకు వాటాను చెల్లించుటకు ముందుకు వచ్చిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) సెంట్రల్ జనరల్ సెక్రటరీ కే రాజ్‌కుమార్, బ్రాంచీ సెక్రటరీ మోటపలుకుల రమేష్, సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) సెంట్రల్ వైస్ ప్రసిడెంట్ పసునూటి రాజేందర్, బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య, బిఎంఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్, బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ సుజేందర్ పేర్కొంటున్నాయి. సింగరేణి కార్మికులకు లాభాల వాటాను 33 శాతం చెల్లించుటకు ప్రకటన చేసిన సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఇతర మంత్రులు, సింగరేణి సీఎండీ ఎన్ బలరాంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పర్యాటక సొగసులకు ముందడుగు...

మొదటిపేజీ తరువాయి

అటవీ ప్రాంతంలో ట్రెకింగ్ చేస్తూ దుర్గం గుట్టపై ఉన్న కాకతీయుల భారీ రాతి కట్టడాలను పరిశీలించారు. దుర్గం గుట్ట ప్రాముఖ్యత, రాతి కట్టడాల చరిత్ర, అటవీ విస్తీర్ణం పలు అంశాలను జిల్లా కలెక్టర్ కి అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ యాదవ్ కులంకషంగా వివరించారు. అనంతరం తాడ్వాయి మండలంలోని బ్లాక్ బెర్రీ ఐలాండ్ పర్యాటక ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్,అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దుర్గం గుట్ట, బ్లాక్ బెర్రీ ఐలాండ్ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని,ఇక్కడికి వచ్చే పర్యాటకుల కోసం సెల్ఫీ పాయింట్స్, దుర్గం గుట్ట చుట్టూ పై భాగంలో రైలింగ్ ఏర్పాటు చేయాలని , బ్లాక్ బెర్రీ ఐలాండ్ లో పర్యాటకుల ఆటవిడుపు కోసం పలు క్రీడా



అంశాలను ఏర్పాటు చేయాలని,చరిత్ర పర్యాటకులకు వివరించేందుకు గైడ్ ను ఏర్పాటు చేయాలని,క్లాక్ టవర్ కు వెళ్లే మార్గంలో చెక్కతో చేసిన మెట్లను అమర్చాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ క్లాక్ టవర్ పైభాగం నుంచి చుట్టూ అటవీ అందాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.





## శ్రీవారి లడ్డు వ్యవహారంపై విచారణ జరిపించాలి

**కొత్తగూడ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

తిరుమల తిరుపతి శ్రీవారి పుణ్యక్షేత్రంలో లడ్డు వివాదంపై సీబీఐ విచారణ జరిపించాలని భారతీయ జనతా పార్టీ మండల ప్రధానకార్యదర్శి బోనాల ప్రవీణ్ చారి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల పుణ్యక్షేత్రంలో లడ్డు నాణ్యత మరియు అందులో జంతువుల క్రొవ్వును వాడుతున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో నిజా నిజాలు బయటికి రావాలంటే సమగ్ర విచార అవసరం అని అన్నారు.ఇలాంటి ఘటనలు జరగడానికి ముఖ్యకారణం అన్యమతస్తులను ఉద్యోగులుగా నియమించడమేనని ఈ చర్యలను మొదటి నుండి బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని అయినా ఆయా ప్రభుత్వాలు చలనం లేకుండా వ్యవహరించాయని అన్నారు.కల్తీ నెయ్యిని వాడడం అనేది తిరుమల పవిత్రతను దెబ్బ తీయడమేనని అంతేకాకుండా యావత్ ఈ దేశంలోని హిందువుల మనోభావాలను కించపరచడమేనని అన్నారు.ఈ ఘటనకు బాధ్యులైన ప్రతీ ఒక్కరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఎలుకల మందు తాగిన వ్యక్తి మృతి

**కేసముద్రం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

మండలంలోని కోరుకొండపల్లి గ్రామానికి చెందిన మంకాలరాము (21) ఎలుకల మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్ఐ మురళీధర్‌రాజు తెలిపారు. త్రాగుడుకు బానిసైన ఈ వ్యక్తి అదే మత్తులో ఈనెల 15న ఇంట్లో ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## జిల్లా అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు సహకారం అందించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**ములుగు జిల్లా, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌లో ములుగు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్‌రావు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులతో కలిసి సమావేశం నిర్వహించారు.

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు ములుగు జిల్లాలో వెంకటాపురం మండలంలోని నంది మహాద్ గుత్తికోయ హాబిటేషన్‌ను సందర్శించి గిరిజనుల జీవన శైలి విధానాన్ని వారిని అడిగి తెలుసుకున్నారు. మెడికల్ అండ్ హెల్త్ అంశంలో గిరిజనులకు ఎలాంటి మౌలిక సదుపాయాలు అవసరమవుతాయో అనే అంశాలపై చర్చించారు. అనంతరం భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ తన చాంబర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెడికల్ అండ్ హెల్త్ విషయంలో గుత్తికోయ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రతిపాదనలను త్వరలోనే పంపిస్తామని తెలిపారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**ఆకస్మికంగా పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతనిఖీ**

**జిల్లా వైద్యాధికారి అల్లం అప్పయ్య**

**గోవిందరావుపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి అల్లం అప్పయ్య అధ్యక్షతన గోవిందరావుపేట మండల మెడికల్ ఆఫీసర్ చంద్రకాంత్ ఆధ్వర్యంలో చల్వాయి గ్రామ పంచాయితీ ఆవరణంలో డాక్టర్ ఎంఎల్‌హెచ్ పి.అనూష హెల్త్ క్యాంప్ నిర్వహించారు. హెల్త్ క్యాంపులో ఉన్న హెల్త్ అసిస్టెంట్లకు, ఏఎన్ఎంలకు పలు సూచనలు సూచించారు. చల్వాయి గ్రామపంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును జిల్లా వైద్యాధికారి సందర్శించి క్యాంపుకు వచ్చిన పేషెంట్లను వివరాలు అడిగి తెలుసుకుని వారికి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ అవగాహన కల్పించారు. వర్షాకాలం సీజన్ వ్యాధుల పట్ల ఆరోగ్యం పట్ల ఇంటి చుట్టూ ఉన్న పరిసరాల గురించి, చెత్తచెదారం లేకుండా చూసుకోవాలని, మురుగునీరు నిలవకుండా చూసుకోవాలని పరిశుభ్రతపై జిల్లా వైద్యాధికారి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జంపయ్య, సిహెచ్ఓ సదానందం, కాలిక లలిత, ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**ఆకస్మికంగా పసర ప్రాథమిక ఆరోగ్యకేంద్రం తనిఖీ :**

పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును జిల్లా వైద్యాధికారి అల్లం అప్పయ్య ల్యాబ్ రికార్డును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ల్యాబ్ రూమును తనిఖీ నిర్వహించి ల్యాబ్ టెక్నీషియన్ పలు సూచనలు సూచించారు. శుక్రవారం నాడు మలేరియా టైఫాయిడ్ డెంగ్యూలకు సంబంధించిన 35 మంది పేషంట్లకు టెస్టులను చేశామని ల్యాబ్ టెక్నీషియన్ రికార్డులో నమోదయింది. జిల్లా వైద్యాధికారి ఇవాళ ఎంత మందిని ఓపిని చూశారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అడగగా గత 20 రోజుల నుంచి 80 నుంచి 110 పేషెంట్లను చూస్తున్నామని వైద్యాధికారి మధు అన్నారు. పసర గ్రామ పంచాయితీ పరిధిలోఉన్న సబ్ సెంటర్ రాంపూర్, పసరా నాగారం హైస్కూల్, పరిధిలో ఉన్న ఏఎన్ఎంలకు ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షపునీరు, మురికి నీరు నిల్వలు ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, దోమ తెరలు వాడాలని తెలిపారు. ఉపయోగించని కుండలు, టైర్లు, సీసాలు, కుండీలు, నీటి తొట్టిలు, కొబ్బరి చిప్పలు, కూలర్లు వంటి వాటిలో నీటి నిల్వలు ఉండకుండా ప్రతి రెండు మూడు రోజులకొకసారి శుభ్రపరచుకోవాలని అన్నారు. వర్షాకాలంలో వాతావరణం మార్పులవలన ప్రజలందరు కాచి చల్లార్చి వడబోసిన నీటిని మాత్రమే త్రాగాలని, వండిన పదార్థాలు వేడిగా ఉన్నప్పుడే తినాలని, ఎవరైనా జ్వరముతో బాధపడే వాళ్లు తప్పకుండా పసర ఆరోగ్య కేంద్రములో రక్త పరీక్షలు చేయించుకోవాలని కోరారు. వాంతులు విరేచనాలతో బాధపడే వాళ్లు తప్పకుండా ఆరోగ్య సిబ్బందికి సమాచారం అందించాలని సీజనల్ వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.





## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

*దుగ్గొండి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*



గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మనిచ్చే శిశువులు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ఎంపిడివో డాక్టర్ అరుంధతి అన్నారు. మండల కేంద్రం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం పోషణ మాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గర్భిణీ స్త్రీల శ్రీమంతం, చిన్నపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఆకు కూరలు తీసుకుంటే జన్మించే శిశువులు ఆరోగ్యవంతంగా జన్మిస్తారన్నారు. చిన్నపిల్లలకు బాలామృతం తినిపిస్తే ఎదుగుదల వస్తుందన్నారు. గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. చిన్నపిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో మధురిమ, సూపరిండెంట్ రవికుమార్, సూపర్వైజర్ జయరాణి, పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, అంగన్వాడీ టీచర్లు చంద్రకళ, శ్రీదేవి, రేణుక భాగ్యలక్ష్మి, సుందరి కృష్ణవేణి, నిర్మళ, వసంత, శ్రీలత, కారోబార్, పోలోజు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గిర్నిబావి మహాత్మజ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

*దుగ్గొండి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*



మండలంలోని గిర్నిబావి మహాత్మ జోతిబాపూలే గురుకుల పాఠశాలలో శుక్రవారం స్వచ్ఛత హిసేవ కార్యక్రమం నిర్వహించారు. ముందు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో డాక్టర్ అరుంధతి మాట్లాడుతూ ఎక్కడ పడితే అక్కడ ప్లాస్టిక్ కవర్లు, డబ్బాలు వేయవద్దన్నారు. ప్లాస్టిక్ వేయడానికి సెంటర్లు ఏర్పాటు చేశారన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఒడెల మల్లయ్య, వైస్ ప్రిన్సిపాల్ చల్ల సతీష్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఏపీఎం రాజ్‌కుమార్, ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నూనె వేణుప్రసాద్, టీఏలు భద్రునాయక్, సమ్మయ్య, ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.

## నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్ష కోసం విద్యార్థులను సన్నద్ధం చేయాలి

*నెక్కొండ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

ప్రాథమికోన్నత పాఠశాల ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఉండ్రాతి సుజన్ తేజ హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయులందరు నవంబర్‌లో జాతీయ స్థాయిలో జరుగు నేషనల్ అచీవ్మెంట్, సర్వే కోసం జరుగబోవు పరీక్షలకు విద్యార్థులను పూర్తి స్థాయిలో సన్నద్ధులను చేయాలని సచించారు. ప్రతి పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రామును అమలు చేస్త పిల్లల అభివృద్ధిని ఆన్లైన్ ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. పిల్లల ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ విషయంలో అలసత్వం వహించవద్దని సూచించారు. 15 రోజులకు మించి పాఠశాలకు రాని విద్యార్థులను వారి తల్లిదండ్రులను సందర్శించి పాఠశాలలకు వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రత్నమాల, ఎంఎన్‌వో రవికుమార్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు రంగారావు, రేణుక, ఎష్ఆర్‌పీ ఏవీఆర్ చార్యలు, ఆర్‌పీలు, రామ్మోహన్, ప్రతాప్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు సీఆర్‌పీలు పాల్గొన్నారు.



## చిన్నారుడిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

*నర్సంపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*



నర్సంపేట మండలం ముగ్ధుంపురం గ్రామానికి చెందిన గన్నోజు హరిసిత- ప్రవీణ్ దంపతుల కుమారుడు గాన్నోజు మోక్షిత్ మొదటి పుట్టిన రోజు సందర్భంగా ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి విచ్చేసి బాలున్ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో చనిపోయిన కుటుంబానికి 5లక్షల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

*నర్సంపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*



కరెంట్ షాకుతో చనిపోయిన కుటుంబానికి ఐదు లక్షల చెక్కులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అందజేశారు. బుదరావుపేట గ్రామానికి చెందిన అనపర్తి సంజీవ తన చెను దగ్గర కరెంట్ షాకుతో మరణించగా వారి కుటుంబానికి ఐదు లక్షల చెక్కును అందజేశారు.

## పొట్టి శ్రీరాములు పేరు తొలగింపు అమానుషం

*నల్లబెల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

బాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాముల పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి తొలగించడం అమానుషమని ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా కోశాధికారి గందె శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆ సంఘం మండల అధ్యక్షుడు నీల వెంకటేశ్వర్లుగుప్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాంతియుత నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయానికి ఉన్న పొట్టి శ్రీరాములు పేరును తొలగించే ప్రకట చేయడంతో పాటు అమలు చేయడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 58 రోజుల పాటు బాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం అమరనిరాహార దీక్ష చేసి అశువులు బాసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని అలాంటి మహనీయుల చరిత్రలను బావితరాలకు తెలుగుజాతికి తెలియజేయాల్సి ఉండగా తెలుగు విశ్వవిద్యాలయానికి ఉన్న ఆయన పేరును తొలగించడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం సరికాదని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే భవిష్యత్‌లో ఆర్యవైశ్యులందరు పార్టీలకతీతంగా ఒక్కతాటిపైకి వచ్చి ఎక్కడికక్కడ ప్రభుత్వాన్ని నిలదీయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని జిల్లాలలో మండల కేంద్రాలలో ప్రభుత్వానికి వినతి పత్రం అందజేయడం జరుగుతుందని ఇందులో భాగంగానే ఈ రోజు శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు గంగిశెట్టి నాగభూషణ్, మురికి మనోహర్‌రావు, పురం భద్రీనాథ్, రవీందర్, గంగిశెట్టి శ్రీనివాస్, నీల శ్రీనివాస్, బచ్చు కిరణ్‌కుమార్, పుల్లూరి శివప్రసాద్, రామిని సంతోష్, నాగరాజు, శివనాత్రి శ్రీనివాస్, పురం సతీష్, వెంకటేష్ పాల్గొన్నారు.



## అప్పుల బాధతో గిరిజన మహిళ రైతు ఆత్మహత్య

*నర్సంపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

అప్పుల బాధతో ఓ గిరిజన మహిళా రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన వరంగల్ జిల్లా నర్సంపేటలో చోటు చేసుకుంది. గార్లగడ్డతండాకు చెందిన ఫాల్తియ భద్రమ్మ(42) రెండు రోజుల క్రితం పురుగు మందు తాగింది. వరంగల్‌లో ఎంజిఎంలో చికిత్స పొందుతూ మృతిచెందింది. ఆమె భర్త వీరన్న ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. పంటల సాగు కోసం రూ.12లక్షల అప్పు చేయగా వాటిని ఎలా తీర్చాలో తెలియక ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు.

**-మహిళా రైతు ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి**
**మాజీ ఎమ్మెల్యే పెద్ది**

ఆత్మహత్య చేసుకొని మృతిచెందిన మహిళా కౌలు రైతు కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని ఆ కుటుంబానికి 25లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. రైతులకు భరోసా కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.

## వరకట్న వేదింపులతో తల్లి కూతురు మృతి

*దుగ్గొండి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*



దుగ్గొండి మండలం దేశాయిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శంబయ్యపల్లి గ్రామానికి చెందిన ప్రవలిక(22) క్రిమీ సంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. శుక్రవారం చికిత్స పొందుతూ మృతురాలు ప్రవలిక బంధువులు తెలిపారు. స్థానిక ఎస్ఐ కథనం ప్రకారం మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన ముదురుకోల సందీప్- ప్రవలికలు మూడేళ్ల క్రితం ప్రేమించుకొని పెళ్లి చేసుకున్నారన్నారు. వీరికి ఒక కుమారుడు జన్మించగా మృతురాలు భర్త సందీప్ అత్త విజయలు అదనపు కట్నం పదిలక్షలు తెమ్మని వేదిస్తున్నారు. వేదింపులు భరించలేక ఈ నెల 18న మృతురాలి గడ్డిమందు తాగి వరంగల్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. మృతురాలు గర్భంలో ఉన్న శిశువును రక్షించడం కోసం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఒక్క రోజు శిశువు బ్రతికి గురువారం మృతిచెందింది. మృతురాలు ప్రవలిక శుక్రవారం రోజు ఉదయం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు శవపంచనామ చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు.

## మధ్యం మత్తులో ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి

*నల్లబెల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*



మద్యం మత్తులో ఓ వ్యక్తి తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నల్లబెల్లి మండలంలోని ముచ్చింపులతండా గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం ముచ్చింపులతండాకు చెందిన సంకోజు లక్ష్మీనారాయణ(55) గత కొంత కాలంగా మద్యానికి బానిసై ఇంట్లో తరుచూ భార్య పిల్లలతో గొడవపడే వాడు. ఈ నేపథ్యంలో గ్రామ పెద్దలు సైతం పలుమార్లు లక్ష్మీనారాయణను మందలించి సర్ది చెప్పేవారు. ఇదిలా ఉండగా కుటుంబ వ్యవసాయ కూలి పని కోసం బయటికి వెళ్లిన సందర్భంలో అధికంగా మద్యం సేవించి ఆ మద్యం మత్తులో తన ఇంటి ముందు రేకుల షెడ్డులోని కర్రకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడంతో ఇది గమనించిన గ్రామస్తులు మృతురాలి భార్య పుష్పలీలతో పాటు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో లబోదిబోమంటూ కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతుడి భార్య పుష్పలీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ ప్రశాంత్ బాబు పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

*దుగ్గొండి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని మాత శిశు సంరక్షణ జిల్లా అధికారి డాక్టర్ పద్మశ్రీ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో గర్భిణీ స్త్రీల నమోదును సిబ్బంది చేయాలన్నారు. ఐదు సంవత్సరాల పిల్లలకు టీకాలను వేయించే విధంగా చేయాలన్నారు. పిల్లలకు టీకాలు వేయిస్తే ఎలాంటి వ్యాదులు రావన్నారు. వ్యాది నిరోధక శక్తి పెంపొందుతున్నారు. ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం, మందులు, పౌష్టికాహారం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామాల్లో వైద్య వైద్య సిబ్బంది గర్భిణీ స్త్రీలకు సీజనల్ వ్యాదులపై అవగామన కల్పించాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. డాక్టర్ పృద్విరాజ్, సీహెచ్‌వో సలోమి, పిహెచ్ఎన్ మనోజ, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబి, మంజుల, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యాధులు ధరి చేరకుండా గ్రామాల్లో వైద్య శిబిరాలు

కాటారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో గల సబ్ సెంటర్‌లలో డ్రైడే సందర్భంగా స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక ఆదేశాల మేరకు డ్రైడేను శుక్రవారం నిర్వహించారు. డ్రైడే సందర్భంగా స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు చేపట్టి గ్రామాలలో పరిశుభ్రత గురించి తెలియజేశారు. ఉచిత వైద్య శిబిరంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఇలాంటి వ్యాధులు ధరికి చేరవని తెలిపారు. విలాసాగర్ గ్రామంలో గర్భవతి స్త్రీలను, బాలింతలను కూడా పరీక్షించడం జరిగింది. వారికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ప్రజలకు జ్వరం అని తెలియగానే ఆరోగ్య కార్యకర్తను గాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని సంప్రదించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జ్వరాలకు సంబంధించిన అన్ని రక్త పరీక్షలు ఉచితంగానే చేస్తారని తెలిపారు. కావున ప్రజలు సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉచిత ఆరోగ్య వైద్య ఆరోగ్య శిభిరంలో వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ సుమన్, హెల్త్ సూపర్‌వైజర్ సరళ, హెల్త్ అసిస్టెంట్లు టి.సమ్మయ్య, కాపర్తి రాజు, ఏఎన్ఎం రజిని, ఆశా వర్కర్ రజిత, స్వచ్ఛత సేవాహి డ్రైడే కార్యక్రమాలలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహముత్తారం

## వాహనదారులందరూ ధృవపత్రాలు కలిగి ఉండాలి

-చిట్యాల సిఐ దగ్గు మల్లేష్

చిట్యాల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



ప్రైవేటు వాహనదారులందరూ వాహనాలకు సంబంధించిన ధృవపత్రాలు కలిగి ఉండాలని చిట్యాల సిఐ దగ్గు మల్లేష్ అన్నారు. ప్రైవేట్ వాహనాల యజమానులతో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మల్లేష్ మాట్లాడుతూ..ప్రైవేటు వాహనాలలో పరిమితికి మించి ప్రయాణీకులను తరలించరాదని హెచ్చరించారు. ప్రధానంగా మహిళల పట్ల అగౌరవంగా ప్రవర్తించరాదని సూచించారు. అమర్యాదగా వ్యవహరించే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం వాహనాలకు వరుస సంఖ్యలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్సై శ్రావణ్ కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర

చిట్యాల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



మండలంలోని చల్లగరిగ, చిట్యాల గ్రామాలలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుక్రవారం పరామర్శించారు. మండలకేంద్రానికి చెందిన తూటిచెర్ల స్వామి(సీఐ) తండ్రి నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. చల్లగరిగ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు అల్లే నాగరాజు తండ్రి రాజయ్య, అలాగే జేరిపోతుల పోషయ్యలు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం వేర్వేరుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారివెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీ కృష్ణ, జిల్లా, మండల నాయకులు చిలుకల రాజ కొమురయ్య, గంగాధరి రవీందర్, జంపయ్య, రఘుపతి, తడక కుమార్, సంఘ రమేష్, అల్లే శ్రీధర్, దూదిపాల బుచ్చిరెడ్డి, నల్ల రాజిరెడ్డి, కొల్గురి సంజీవ్, సిరిపెల్లి నరేష్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ముగ్గురు జడల్‌పేట విద్యార్థుల ఎంపిక

చిట్యాల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



మండలంలోని జడల్‌పేట హైస్కూల్‌కు చెందిన ముగ్గరు విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాద్యాయురాలు వాసంతి, ఫిజికలన డైరెక్టర్ లింగయ్య తెలిపారు. పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని కే.పూజిత, 9వ తరగతి విద్యార్థిని కే.బిందుజ, ఎనిమిదవ తరగతి విద్యార్థి ఎండి అబూ బక్కర్‌లు సాఫ్ట్‌బాల్ క్రీడా పోటీల్లో క్రీడా స్ఫూర్తిని కనబరిచి, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఈనెల 21, 22, 23తేదీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగే పదవ రాష్ట్రస్థాయి తెలంగాణ సాఫ్ట్‌బాల్ పోటీలలో పాల్గొంటారని చెప్పారు. ఈసందర్భంగా రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థినీలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మధు, లక్ష్మీ, లావణ్య, శరత్‌బాబు, రఘుపతి. రజితలు అభినందించారు.

## వడదెబ్బతో వృద్ధుడి మృతి

చిట్యాల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

మండలంలోని చల్లగరిగా గ్రామానికి చెందిన బండారి సదయ్య(65) అనే వృద్ధుడు అస్వస్థతకు గురై మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామానికి చెందిన సదయ్య అనే వృద్ధుడు తన పంట పొలం వద్దకు వెళ్లి చేను పనులు చేస్తున్న గ్రామంలో వడదెబ్బ సోకి అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

## మావోయిస్ట్ ఆవిర్భావ నేపథ్యంలో పోలీసుల హైఅలర్ట్

-అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేసిన సిఐ

-గోదావరి తీర ప్రాంతంలో ప్రత్యేక నిఘా

మహదేవపూర్(కాటారం), సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గోదావరి తీర ప్రాంతాల్లో పోలీసులు హైఅలర్ట్ అయ్యారు. మావోయిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు ముందస్తుగా మహదేవపూర్ సిఐ రాంచందర్ రావు పలిమెల ఎస్సై తమాషా రెడ్డితో కలిసి సిబ్బందితో బందోబస్తు చర్యలు చేపట్టారు. మావోయిస్టులకు అనుగుణంగా ఉండే సరిహద్దు ప్రాంతమైన తూర్పు పలిమెల మండలంలో మావోయిస్ట్‌లు దాటకుండా ఉండేందుకు గట్టి పహారా చేసినట్లు తెలుస్తోంది. ఎన్నడూ లేనివిధంగా మహదేవపూర్ సిఐ రాంచందర్ రావు పర్యవేక్షణలో పోలీసు బలగాలతో అణువణువు గాలిస్తూ శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కల్గకుండా ఉండేందుకు చర్యలు చేపడుతున్నారు. గోదావరి తీర ప్రాంతాలైన పలిమెల మండలంలోని సర్వాయిపేట, దమ్మూరు, బూరుగుగూడెం, బండారిగూడెం, ముకునూరు వంటి గ్రామాలను ఆనుకొని ఫెర్రీ పాయింట్లను తనిఖీ చేసి ప్రస్తుత పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గోదావరి తీర ప్రాంతంలో చేపలు పట్టేవారు, పడవలు నడిపే వారితో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మావోయిస్లు ప్రభావిత ప్రాంతం కావడంతో ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని పలిమెల ఎస్సై తమాషా రెడ్డికి పలు సూచనలు చేశారు. తనిఖీల్లో మహదేవపూర్ సిఐ రాంచందర్ రావు, పలిమెల ఎస్సై జి.తమాషా రెడ్డితో పాటు, సివిల్, టిఎస్ఎస్‌పి పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సీఈఓ హరి సింగ్

చిట్యాల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



మండలంలోని తిరుమలపురం, చల్లగరిగా గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలీంగ్ కేంద్రాలను ఎలక్షణ్ కమీషన్ డిప్యూటీ సీఈఓ హరిసింగ్ శుక్రవారం సందర్శించారు. ఇంటింటా సర్వేలో భాగంగా మండలంలోని తిరుమలాపురం 162పోలీంగ్ విధానాన్ని, చల్ల గరిగే గ్రామంలోని 200పోలీంగ్ కేంద్రాన్ని సందర్శించి బూత్‌లెవల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట తాసీల్దార్ హేమ, భూపాలపల్లి తాసీల్దార్ వై.శ్రీనివాస్, ఎలక్షన్ డ్యూటీ ఇమామ్ బాబా, గిర్ధవర్ రాజు, సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

చిట్యాల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



మండలంలోని గిద్దెముత్తారం గ్రామానికి చెందిన ఒద్యారపు మణెమ్మ పోతుగంటి ఎల్లయ్యలు అనారోగ్యంతో మృతి చెందారు. మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుక్రవారం పరామర్శించి ఓదార్చారు. మృతుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు గ్రామస్తులు సేకరించిన రూ.34వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎమ్మెల్యే వెంట చిట్యాల మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మాజీ జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, గిద్దముత్తారం, కాల్వపల్లి సర్పంచ్‌లు పులి సునీత-అంజిరెడ్డి, పోలవేన పోషాలు, మాజీ ఎంపిటీసీ పప్పుల విజయలక్ష్మీ-సంజీవయ్య, ఉపసర్పంచ్ ఆవుల ఐలయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు కొమండ్ల నరిసింగ్, గ్రామస్థులు నారాయణ, చేరాలు, శ్రీధర్, మహేష్, తిరుపతి, రాజయ్య, లింగయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు మండల కార్యవర్గం ఎన్నిక

-మండల అధ్యక్షునిగా భూక్య రవి నాయక్

మహముత్తారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలం ములుగుపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో పిఆర్‌టియు మండల కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. పిఆర్‌టియు మండల అధ్యక్షునిగా భూక్య రవి నాయక్, ప్రధాన కార్యదర్శిగా అజ్మీరా రవీందర్, అసోసియేట్ అధ్యక్షులుగా వెల్దండి హనుమంతు, మండల మహిళా ఉపాధ్యక్షురాలుగా కె.గీతారెడ్డి, మండల కార్యదర్శి కె.సతీష్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా ఎన్నికల పరిశీలకులు కుసునపు కిరణ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు జయమధుకర్ రావు, కామిడి సతీష్ రెడ్డి, దాసరి రాజేంద్రప్రసాద్, పాపయ్య, వెంకటనారాయణ, చంద్రకళ, నాగరాజు, సుధాకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి**

*హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*



వరంగల్, ఖిలావరంగల్, మండల పరిధిలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలపైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్‌రావుకి వినతపత్రం అందజేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్ మాట్లాడుతూ వరంగల్, ఖిల్లా వరంగల్ మండల పరిధిలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలో ఎలాంటి అనుమతి లేకుండా సిట్టింగ్ పర్మిషన్ లేకుండా ఫైర్ సేట్లు లేకుండా ఆట స్థలం లేకుండా విద్యార్థులకు సరిపడా బాత్రూం లేకుండా పక్కా కమర్షియల్ బిల్లిండ్‌ల్లో నడుపుతూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నటువంటి పరిస్థితి కనబడుతున్నది కావున తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేటు పాఠశాల పైన చర్యలు తీసుకోవాలి అనుమతులు లేని సంస్థలను మూసివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అభిరామ్ శివ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశానికి ఆహ్వానం

*నడికూడ,ప్రభాతవార్త:*



నడికూడ మండల చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయులు అచ్చ సుదర్శన్ ఉపాద్యాయ బృందంతో ప్రతి నెల మూడవ శనివారం జరిగే తల్లిదండ్రుల సమావేశానికి ఈ సారి వినూత్న రీతిలో స్కూల్ యూనిఫామ్‌లో తల్లిదండ్రులకు ఆహ్వానం పత్రములు అందజేశారు. ఈ సమావేశానికి తల్లిదండ్రులు పాల్గొని విజవంతం చేయాలని అనానఢ్రు. మీ పిల్లల భవిష్యత్తు కు ఒక గంట సమయాన్ని కెటాయించి మీ అమూల ్యమైన సూచనలు, సలహాలు ఇచ్చి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు రవిందర్, అంగన్వాడి టీచర్లు లక్ష్మి, సంధ్య, విద్యావాలంటీర్లు జ్యోతి, బాబూరావు, రమేష్ పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**సీఐటియు నాయకులు**

*పరకాల,ప్రభాతవార్త:*

కాంట్రాక్టు, ఔటు సోర్సింగ్ పద్దతిలో పని చేస్తున్న మున్సిపల్ సింబ్బందిని పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని సీఐటియు జిల్లా నాయకులు దుప్పటి సమంజయ్ బాబు, బయ్యా క్రిష్ణంరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటియు ఆద్వర్యంలో కమిషనర్‌కి వినతి పత్రం ఇచ్చి మాట్లాడారు. ప్రసుత్తం పని చేస్తున్న ఔటు సోర్సింగ్, ఎన్ఎమ్ఆర్, ఫిక్స్‌డ్ పే కార్మికులను సైతం పర్మనెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల నుండి ప్రతి నెల వేతనాలు చెల్లించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్నట్టుగానే తెలంగాణలో కూడా నెలకు 24 వేల రూపాలయులు వేతనం చెల్లించాలని వెల్లడించారు. కొత్తగా నియమించుకున్న కార్మికులను పాత కార్మికులతో సమానంగా వేతనాలు ఇవ్వాలన్నారు. ప్రమాదంలో మరణిస్తున్న కార్మికులకు 25 లక్షల రూపాలయ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టి, దహన సంస్కారాలకు 30 వేల రూపాలు ఇవ్వాలని సూచించారు. మున్సిపల్ కార్మికుల పిల్లలకు ప్రత్యేక స్కాలర్‌షిప్ ఇచ్చి ఉన్నత చదువులకు ప్రోత్సాహం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, భాస్కర్, కిషోర్, శ్రీనివాస్, వసంత, చంద్రమ్మ, నీలమ్మ, ప్రమోద్, సుమన్, తిరుమల మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కాళాశాలలో ప్రేషర్స్ డే

*పరకాల,ప్రభాతవార్త:*



పరకాల ప్రభుత్వ జూనియర్ కాళాశాలలో శుక్రవారం ఫ్రేషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెండవ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్‌డే వేడుకల్లో విద్యార్థులకు శుభాశీస్సులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిదిగా హన్మకొండ జిల్లా డి.ఐ.ఈ. ఓ గోపాల్, పరకాల సీఐ క్రాంతికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ ప్రపంచంలో పోటీ తత్వాన్ని అవర్చుకొని ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల్లో స్థిరపడి భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలను, మంచి అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంను వినియోగించుకొని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం సీఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మాధకద్రవ్యాలకు బానిస కావద్దని క్రమశిక్షణతో ఉంటూ ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సంతోష్‌కుమార్, జూనియర్ కశాశాల ప్రిన్సిపల్ సంపత్‌కుమార్, ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు గౌస్‌వీరు పాల్గొన్నారు. ఈ కారక్రమంలో పబ్లిక్ పరీక్షలో అత్యధిక మార్కులు సాదించిన విద్యార్థులకు భహుమతులు అందజేశారు. విద్యార్థులు నృత్యాలు పాటలతో అలరించారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

*నల్లబెల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*



గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న మల్టీ పర్సప్ వర్కర్లకు సంబంధించిన పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి వారికి అందజేయాలని కోరుతూ తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రిజిస్టర్ పోస్టు ద్వారా శుక్రవారం వినతిపత్రాన్ని పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు జీవో సంఖ్య 51 ప్రకారం ప్రతి నెల వేతనాలు, క్రమం తప్పకుండా చెల్లించాల్సి ఉండగా ఇప్పటి వరకు దాదాపు ఐదు నుండి ఎనిమిది నెలల వరకు వేతనాలు రాకపోవడం పట్ల మల్టీ పర్సప్ వర్కర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం మల్టీ పర్సప్ వర్కర్ల సమస్యలపై దృష్టి పెట్టి వారిని పస్తులు ఉండకుండా చూడటంతో పాటు ఏ నెల వేతనం ఆ నెలలోనే అందజేయాలని ఆయన కోరారు.

# గ్రామ కార్యదర్శులను ఆదుకోండి

*భీమదేవరపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :*



గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆర్థికంగా ఆదుకోండి అనిని ఎంపీడీవోకు కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన అనంతరం గ్రామ కార్యదర్శి సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు నిధుల కొరత వలన సిబ్బంది జీతభత్యాలు చెల్లించక పారిశుద్ధ పనులకు ఇబ్బంది కలుగుతుందని రాబోవు బతుకమ్మ దసరా పండుగలకు అయ్యే ఖర్చు నిధులు విడుదల చేయాలని గత పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో కార్యదర్శి జీతాలను క్రెడిట్ కార్డులను వినియోగించి గ్రామపంచాయతీ అభివృద్ధికి పాటు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన జీవితాన్ని కుటుంబ అవసరాలకు వాడతారని కానీ గ్రామ కార్యదర్శులు గ్రామ పంచాయతీలను కుటుంబముగా భావించి పని చేస్తున్నారని అన్నారు. గ్రామ పంచాయితీలకు రావలసిన గత బిల్లులు కానీ భవిష్యత్తు నిధులు కానీ మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ నాగరాజు మండల పరిధిలోని గ్రామ పంచాయతీల కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

*పర్వతగిరి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*




ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడివో శంకర్ శంకర్ అన్నారు. శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలను నాటి సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు, అబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ జిల్లా శ్రీనివాస్, సెర్ప్ సీఏలు కాంతయ్య, సుబ్రహ్మణ్యం, వివోఏలు, ఏఎన్ఎం హేమలత, ఆశ వర్కర్ మమత, తదితరులు పాల్గొన్నారు.

**-చింతనెక్కొండ గ్రామంలో...:** గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో మహిళా సంఘా సభ్యులు, గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు, యువకులు అందరితో సమావేశం నిర్వహించి ప్రజలందరు పరిసరలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మాలోతు శంకర్‌నాయక్, ఎంపివో పాక శ్రీనివాస్, ఏపీఎం కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పనిబారం తగ్గించాలని ఎంపిడివోకు వినతి

*పర్వతగిరి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*



మండలంలో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్నటువంటి ఆర్థిక సమస్యలు, పనిభారం గురించి పర్వతగిరి ఎపిడివోకు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు మహమ్మద్ మోయిన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సదానందం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగడ్డ దళితుల సమాదులను పరిరక్షించాలి

**-దళితులకు మద్దతుగా ఎమ్మెల్యే నాయిని**

*ప్రభాతవార్త- సుబేదారి:*

పెద్దమ్మగడ్డ దళితుల సమాదులను పరిరక్షించాలని ములుగు రోడ్డు పెద్దమ్మగడ్డ ఎక్స్‌రోడ్డు వద్ద ధర్నా చేస్తున్న దళితులకు ఎమెమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ దళితుల సమాదులను కూల్చుతుంటే చోద్యం చూస్తూ కొందరు మద్దతుగా నిలవడం చాలా దుర్మార్గమైన చర్య, ఎన్నో ఏళ్ళుగా వారు తమ భూముల పత్రాలు ఉన్న నిరక్షరాస్యత వలన మ్యూటేషన్ గాని, పట్ట చేసుకోవడం గాని చేయలేదు. ఇదే అదునుగా చేసుకొని కొందరు వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకొని అన్యాయంగా కూలగొట్టారు. ఈ మేరకు వారి ధర్నాకు మద్దతు తెలిపి దోషులకు చట్టపరమైన చర్యలు తీసుకునేలా చేస్తానని హామి ఇచ్చారు. నగరంలో లాండ్ ఆర్డర్ లేకుండా సమస్య నిర్మూలన చేసేలా సీపీకి, రాష్ట్ర ముఖ్యమంత్రికి విషయం తెలియజేస్తానని అన్నారు.



# సిఎంఆర్ ఖరీఫ్ ధాన్యం సేకరణలో పాల్గొనబోం

## జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్న ములుగు జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్




**ములుగు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో 2024, 2025 సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో సీఎంఆర్ ధాన్యం సేకరణలో జిల్లా మిల్లర్లు పాల్గొనబోమని జిల్లా రైస్ మిల్లర్లు అసోసియేషన్ జిల్లా కలెక్టర్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి నెల నుండి రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ చేసే ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం తలపెట్టబోవడం సంతోషకర విషయం. కానీ ఈ విషయమై మా రాష్ట్ర నాయకులతో కనీసం మాటవరుసకైనా సంప్రదించలేదని, ఇది చాలా బాధాకరమైన విషయమని అన్నారు. ఎందుకంటే సన్నవడ్ల నుండి 67 శాతం బియ్యాన్ని మిల్లింగ్ చేసి ఇవ్వడం అసంభవం, ఇది రాష్ట్రంలో వరి గురించి తెలిసిన ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే సగటున ఒక క్వింటాలు వడ్లకు 59 కిలోలకు మించి బియ్యం రావు. తరుగు వచ్చిన బియ్యాన్ని భర్తీ చేయుటకు దాని నుండి వచ్చే ఉప ఉత్పత్తులను అమ్మిన కూడా సరిపోవు. ఎందుచేతనంటే సన్నవడ్లను మిల్లింగ్ చేస్తే ఒక క్వింటాలుకు గాను బియ్యం నూకలు పరం, మరియు తౌడుతో కలిపి 75 కిలోలు మాత్రమే వస్తాయని అసోసియేషన్ కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. పైగా నూకలు సన్నగా ఉండుట వలన మార్కెట్‌లో ధర తక్కువకు అమ్మవలసి వస్తుందని, అలాగే తౌడులో నూనె శాతం తక్కువగా ఉండుట వలన అది కూడా బాగా ధర తక్కువకే అమ్మవలసివస్తుంది. అందు చేత ఉప ఉత్పత్తులు అమ్మగా వచ్చే డబ్బులు తరుగు ధాన్యం క్వింటా 2800 రూపాయల చొప్పున కొనుటకు ఎట్టి పరిస్థితిలో కూడా సరిపోవు. తద్వారా మిల్లర్ భారీ స్థాయిలో కార్పొరేషన్ బాకీ పడే అవకాశం ఉంటుంది. పైగా సన్న వడ్లను 17 శాతం తేమతో భద్ర పరిచి 10 నెలల వరకు నెమ్మది నెమ్మదిగా మిల్లింగ్ చేసి ఇవ్వాలంటే అది అసలు సాధ్యమయ్యే పనికాదు. ఎందుకంటే సన్నవడ్లు 17 శాతం తేమతో 45 రోజుల వరకు మాత్రమే రంగు మారకుండా ఉంటాయి. తర్వాత కొంచెం కొంచెం రంగు మారుతూ, ఐదు నెలల్లో సిఎంఆర్ మిల్లింగ్‌కు పనికి రాకుండా పోతాయి. ఇది మాకు అనుభవ పూర్వకమైన విషయం. మిల్లింగ్ చార్జీలు ఒక క్వింట వడ్లకు రూ. 10 లకు సార్టెక్స్ చేసి ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ బియ్యాన్ని ఈ దేశంలో ఎవరు కూడా ఇవ్వలేరని తెలిపారు. మాకు కార్పొరేషన్ నుండి 2017,2018 నుండి 2022, 2023 వరకు సిఎంఆర్ మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్‌పోర్టు చార్జీలు, డ్రైఏజీ, మరియు కస్టోడియన్ చార్జీలు రావాల్సి ఉంది. అప్పటి నుండి మాకు ఒక్క రూపాయి కూడా ఇవ్వట్లేదు. మా వద్ద ఉన్న ఖాళీ సంచులు సంస్థ వారు తీసుకోకపోతే మేము వాటిని భద్రపరుచలేక బయటి మార్కెట్‌లో సగటును సంచి ధర రూ. 9 చొప్పున అమ్మడం జరిగింది. అదే సంచిని వారి నుండి సంస్థ కొనుగోలు చేసిందని, మా లెక్కలో మాత్రం సగటున సంచి ధర రూ. 25 చొప్పన కనబడుతుందని ఇది ఎంత వరకు న్యాయమని, ఈ విధంగా లెక్క చూస్తే మేమే సంస్థకు బాకీ పడి తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ముందుగా సంచి ధరను న్యాయబద్దంగా నిర్ణయించి 2017, 2018 నుండి 2022, 2023 వరకు మిల్లర్లకు రావాల్సిన చార్జీలు మాకిప్పిస్తే ప్రభుత్వానికి చెల్లించవలసిన సిఎంఆర్ బకాయిలు కూడా పూర్తిగా చెల్లిస్తామని తెలిపారు. ఇదే విషయమై తేదీ 7 వ తారీఖు ఆగస్టు 2024 రోజున సమస్త ములుగు జిల్లా మిల్లర్లతో సర్వసభ్య సమావేశం నిర్వహించి 2024, 2025 ఖరీఫ్ సీజన్‌పై సమగ్రంగా చర్చించి నిర్ణయించి పాత పద్దతులలో మిల్లంగ్ చేయలేమని ఏకగ్రీవంగా తీర్మాణం చేసి, దానిని ఆగస్టు 8వ తారీఖ,2024 రాష్ట్ర మిల్లర్ల సమావేశంలో మా రాష్ట్ర సంఘం గౌరవ అధ్యక్ష కార్యదర్శులకు ఇవ్వడం జరిగింది. వారు కూడా ఈ విషయాలను పరిగణలోకి తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్యలతో కూడిన వినతి పత్రంలో ఆగస్టు 27వ తారీఖు 2004న రాష్ట్ర సివిల్ సప్లై కమీషనర్ కు ఏకరువు పెట్టడం జరిగిందని అసోసియేషన్ పేర్కొంది. దాదాపు నెల రోజులు కావస్తున్నప్పటికీ వీటిపై కార్పోరేషన్ ఏ విధమైన నిర్ణయం తీసుకున్నట్లు కనబడుట లేదు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మేము నష్టపోయిని తీరును తమరికి తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ కుమార్, గౌరవ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి గోపు వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# అంధకారంలో మగ్గుతున్న వెంకటాపురం మండలం

## భారీ గాలులతో విద్యుత్తు తీగలపై పడిన చెట్లు

**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :**



వెంకటాపురం మండలంలో శుక్రవారం మధ్యాహ్నం గాలి వానతో కూడిన భారీ వర్షం పడింది. అకాలముగా కురిసిన ఈ గాలివానకి చిరుతపల్లి గ్రామంలో విద్యుత్తు తీగలపై చెట్లు విరిగి పడటంతో వెంకటాపురం సబ్ స్టేషన్‌లో విద్యుత్ నియంత్రికలు ధ్వంసం అయ్యాయి. మండల కేంద్రం ఐన వెంకటాపురం పట్టణం సైతం అంధకారంలో మగ్గుతున్నది. ఈ ఆకస్మిక విపత్తుతో వెంకటాపురం మండలంలో ఉన్న 24 గ్రామాలు అంధకారంలో మగ్గుతున్నాయి. వాతావరణంలో ఆకస్మికంగా చోటు చేసుకున్న మార్పులతో శుక్రవారం మధ్యాహ్నం నుండి వచ్చిన గాలి వానతో మధ్యాహ్నం మూడు గంటల నుండి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అంతేకాక వెంకటాపురంలో 132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌లో కూడా బ్రేకర్స్ డౌన్ అయ్యాయి. సుమారు 25 మందికి పైగా విద్యుత్ సిబ్బంది అదనపు సిబ్బందితో ఏడిఈ ఆకిటి స్వామి రెడ్డి పర్యవేక్షణలో ఏఈ సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో సిబ్బంది వెంకటాపురం సబ్ స్టేషన్‌లో మరమ్మత్తు పనులలో నిమగ్నమయ్యారు. రాత్రి 8.30 గంటల వరకు కూడా వెంకటాపురం మండల పరిసర ప్రాంతాల్లో ఉన్న 25 గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్దరించలేదు. కారు చీకట్లను సైతం లెక్కచేయకుండా విద్యుత్ శాఖ తన సిబ్బందితో మరమ్మత్తులు చేపట్టింది. అర్ధరాత్రి సమయంలో కూడా ప్రజలకు విద్యుత్ అందించే తమ సిబ్బంది పనిచేస్తున్నారని, ఎంత కష్టతరమైన విద్యుత్ పునరుద్దరణ చేసి విద్యుత్ అందిస్తామని వెంకటాపురం ఏడీఈ ఆకిటి స్వామి రెడ్డి ఒ ప్రకటనలో తెలిపారు.

# సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేద్దాం

## ఓఎస్డీ మహేష్ బి.గితే ఐపిఎస్

**ములుగు జిల్లా క్రైమ్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** దేశంలో సైబర్ మోసాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. కొన్ని నెలలుగా వేలాది మంది ప్రజలు సైబర్ హాకర్ల బారిన పడి లక్షలాది రూపాయలు పోగొట్టుకొంటున్నారు. ఈ క్రమం లో ములుగు జిల్లా పోలీస్ శాఖ బ్యాంకర్లను ప్రజలను అప్రమత్తం చేస్తూ తగు సూచనలు చేసింది. ఇటీవల రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల దృశ్య తమ బ్యాంకులకు విచ్చేయు ఖాతాదారులకు సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించాలని ఎట్టి పరిస్థితిలో తమ వ్యక్తిగత ఖాతా వివరాలు ఎవరికి అందించకుండా తగు సూచనలు ఇవ్వాలని అసంబంధిత లింకులను ఓపెన్ చేయరాదని తమ బ్యాంకులలో సైబర్ నేరాల పట్ల గల సూచనలను గోడప్రతుల ద్వారా ఖాతాదారులకు తెలియజేయాలని ఈ యొక్క సమావేశం ద్వారా బ్యాంకింగ్ అధికారులను కోరడం జరిగినది. ఈ సమావేశ ముఖ్య ఉద్దేశ్యం జిల్లా ఓఎస్డీ తెలియజేస్తూ ఖాతాదారులు సైబర్ మోసాల వల్ల నగదును కోల్పోయి బ్యాంకు వద్దకు వస్తే 1930 ద్వారా సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్‌కు కాల్ చేయాల్సిందిగా తెలియజేయాలని యఫ్ఐఆర్ అనం తరం పోలీస్ వారి సూచన మేరకు సంబంధిత ఖాతాలను సీజ్ చేయాలని ఏదైనా ఖాతాలో పెద్ద మొత్తంలో నగదు జయచేసిన పెద్దమొత్తంలో నగదును విడిపించిన లేదా అనుమానిత ఖాతాల వివరాలు తెలిసినా వెంటనే పోలీస్ వారికి అందించాలని తద్వారా బాధిత వ్యక్తులకు న్యాయం చేకూర్చగ లుగుతామని ఖాతాదారులకు సంబంధించిన వ్యక్తిగత వివరాలను ఎట్టి పరిస్థితుల్లో బయట వ్యక్తులకు ఇవ్వరాదని తెలియజేస్తూ సైబర్ కేటుబాళ్ల ద్వారా ఎవరు మోసపోకుండా చేస్తున్న ప్రయత్నంలో పోలీస్ వారికి సహకరించగలరని ఓఎస్డి బ్యాంకింగ్ అధికారులను కోరడం జరిగినది. ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ సందీప్ రెడ్డి ములుగు డీఎస్పీ రవీందర్ సైబర్ క్రైమ్ ఇన్స్‌పెక్టర్ యాసిన్ బ్యాంకింగ్ అధికారులు పాల్గొన్నారు.




# బిజెవైఎం ఆధ్వర్యంలో నరేంద్రమోడీ జన్మదినం

## ములుగులో రక్తదాన శిబిరం ఏర్పాటు

## రక్తదానం ప్రాణదానంతో సమానం

## మాజీ ఎంపీ సీతారాం నాయక్




ములుగు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : ములుగు జిల్లా భారతీయ జనతా పార్టీ ములుగు బిజెవైఎం ఆధ్వర్యంలో నరేంద్రమోడీ జన్మదినం పురస్కరించుకొని రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. బిజెవైఎం జిల్లా అధ్యక్షులు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో నరేంద్రమోడీ జన్మదినం పురస్కరించుకొని బిజెపి ములుగు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అధ్యక్షతన రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ సీతారాం నాయక్, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 74వ జన్మదినం పురస్కరించుకొని సందర్భంగా 15 రోజుల పాటు సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ రక్తదాన కార్యక్రమం చేయనైనది. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాస్కర్ రెడ్డి, నాయకులు కొత్త సురేందర్, జినుకల కృష్ణారావు, రవీంద్రాచారి, బర్లపురం నరేష్, గాదం కుమార్, గంగిశెట్టి రాజ్ కుమార్, కొత్త సుధాకర్ రెడ్డి, నామవరపు విజయలక్ష్మీ, చందా జ్యోతి, ఏ.సురేష్,, విక్రాంత్, దిలీప్, శ్రీహరి, రవీందర్ రావు, కార్తీక్, రాజేష్, శేఖర్, ప్రవీణ్ కుమార్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# కిశోర బాలికలు పోషకాహారం సమృద్ధిగా తీసుకోవాలి

## ములుగు ఐసిడిఎస్ సిడిపిఓ శిరీషా



**ములుగు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** సెప్టెంబర్ మాసంలో నిర్వహించే పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మోడల్ స్కూల్ బండారుపల్లి లో కిశోర బాలికలకు పోషకాహార అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ములుగు సిడిపీఓ శిరీష హాజరై విద్యార్థినులకు పోషకాహారం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెల మొత్తం పోషణ మాసం కార్యక్రమాలు జరుపుకుంటున్నామని అలాగే ఈ సంవత్సరం కార్యక్రమాలలో భాగంగా కౌమార దశలో విద్యార్థినులు రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన ఐరన్ సమృద్ధిగా ఉన్న పౌష్టికాహారం, విటమిన్స్, ప్రోటీన్స్ యొక్క అవశ్యకత ను వివరించారు. మరియు ఆహార వైవిధ్యం ప్రాముఖ్యత, ఆకు కూరలు, పాలు సమృద్ధిగా తీసుకోవడం వల్ల సరైన పోషకాలు అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ కామరున్నీసా బేగం, స్కూల్ ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్‌లు పాల్గొనడం జరిగింది.

# కొట్టుకుపోయిన హైవే ప్రధాన రోడ్డుకు మరమ్మతులేవి....?





రోడ్ల కందకాలను చూసి వెళ్లినా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు ...!

హైవే అధికారులకు పనులపై పట్టింపులేదేమో

తాడ్వాయిలో ఆశ్రమస్కూల్ నుండి బస్టాండ్ వరకు కందకాలే

కందకాలు దాటాలంటే భయపడుతున్న ప్రయాణికులు

అవస్థలు పడుతున్న దుకాణ యజమానులు

**మేడారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** కొట్టుకు పోయిన రోడ్లు కందకాలు కావడంతో ప్రమాదకరంగా మారాయి. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ముందు నుండి వరుసగా నాలుగైదు దుకాణాల ముందు హైవే రోడ్డంతా కొట్టుకుపోయింది. పెద్ద పెద్ద కందకాలు ఏర్పడ్డాయి. గత ఏడాది కూడా భారీగా వర్షాలు పడ్డాయి. కానీ ప్రధాన రోడ్డు కొట్టుకు పలేదని, స్థానికులు అంటున్నారు. ఆగస్టు చివరివారం రోజులు కుండపోతగా కురిసిన భారీ వర్షాలకు రోడ్డు మీదనే మీటరు లోతుకు వరద నిలిచింది వరద తాకిడికి ఐదు రోజుల వరకు నీరు అలాగే ఉంది. దీంతో ప్రధాన హైవే రోడ్డంతా కొట్టుకుపోయింది. మీటరన్నర లోతున కందకాలు ఏర్పడ్డాయి. దుకాణ యజమానులు దుకాణాలు తెరవాలంటే కందకాలు దాటి వెళ్లాల్సి వస్తుంది. అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని కందకాలు దాటుతున్నారు. ఇదిలా ఉండగా, మండల కేంద్రానికి వచ్చే వివిధ గ్రామాల ప్రయాణికులు పిల్లలకు ఏమైనా సామాన్లుగానీ, నిత్యవసర వస్తువులు కొనాలని వస్తుంటారు. కందకాలు దాటాలంటే భయపడుతున్నారు. వర్షాలు తగ్గి నెల కోజులు కావొస్తున్నా నేషనల్ హైవే అధికారులు మాత్రం చూసి వెళ్లారు. ఏమాత్రం ఉలుకు పలుకు లేకుండా పోయిందని ఆరోపణలు వస్తున్నాయి. రోడ్డు పాడైతే మరమ్మతులు చేయించేందుకు ముందుకు రావడం లేదంటున్నారు. ఇంది ఎంత వరకు సమంజమసని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. జిల్లాపాలన అధికారులు పట్టించుకొని తాడ్వాయిలో కొట్టుకుపోయిన హైవే రోడ్డుకు మరమ్మతులు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మండల కేంద్రంలో పని చేస్తున్న ప్రభుత్వ అధికారులు వాహనాల్లో వచ్చి చూస్తూ వెళుతున్నారు. సాయంత్రం కాగానే తిరిగి వెళ్లిపోతున్నారు. కానీ మాత్రం పట్టించుకోవడం లేదు. ఇదేనా ప్రజా పాలన అంటే అని నేషనల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు తడక సుమన్ గౌడ్ అన్నారు. అదే విధంగా గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు దుగ్గి చిరంజీవి, జిల్లా నాయకులు దాసరి కృష్ణలు ఆవేధన వ్యక్తం చేశారు

# ప్రజలకు దోహదపడే విధంగా సేవలుండాలి

ఆటో డ్రైవర్ల సేవలు, కృషి ఎంతో అవసరం

డ్రైవింగ్ లైసెన్స్, యూనిఫామ్ తప్పక ఉండాలి

రోడ్డు జాగ్రత్తలు పాటించాలి

ఓవర్ లోడ్‌తో వెళ్లవద్దు

ఆట్రో డ్రైవర్లకు అవగాహన కల్పించిన ఎస్ఐ



**మేడారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** ప్రజలకు దోహదపడే విధంగా సేవలుండాలని మండలంలోని ఆటోడ్రైవర్లకు తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గ్రామాల వారిగా ఆటోడ్రైవర్లందరికీ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా ఆయన ఆటో డ్రైవర్లందరికీ స్టిక్కర్లు ఇచ్చార. ప్రతి ఆట్రోడ్రైవరు పాటించాల్సి న జాగ్రత్తల గురించి మాట్లాడారు. రోడ్డు బాగోలేని ప్రాంతాల్లో నెమ్మదిగా వెళ్లాలని చూచించారు. ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించ వద్దన్నారు. లైసెన్సు లు కలిగిన వారు ఇన్సూరెన్స్ లు చేయించాలన్నారు. అనుమాన స్పందంగా కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపించినట్లయితే తెలపాలన్నారు. సమా వేశాలకు వెళ్లినప్పుడు తప్పనిసరిగా యూనిఫామ్‌లు వేసు కోవాలన్నారు. తాడ్వాయి , కాటాపురం, నార్లాపురం, రంగాపురం, మండల పరిధిలో ఏ గ్రామాల్లోనైనా ఆటోలు నడిపిస్తున్న వారు జాగ్రత్తలు పాటించా లన్నారు. సమావేశానికి వచ్చిన డ్రైవర్లలో యూనిఫామ్‌లో వచ్చిన శ్రీరాములు, లక్ష్మణ్ లకు గోడ గడియారాలు బహుకరించారు. ఈ కార్య క్రమంలో పోలీస్ సిబ్బంది, పూజారి రమేష్, పలు గ్రామాల నుండి వచ్చిన ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. మండల పరిధిలో నిర్వహించే సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి సూచించారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఎస్ఐ కమలాకర్, పసర



**గోవిందరావుపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** ములుగు జిల్లా సివిల్ కోర్టులో సెప్టెంబర్ 28 వరకు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని పసర ఎస్సై కమలాకర్ తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీ పడదగ కేసులు, క్రిమినల్ సివిల్ కేసులు, వివాహ కుటుంబ తగాదా కేసులు, ఆక్సిడెంట్ కేసులు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కేసులు, ఎక్సైజ్ కేసులు, ట్రాఫిక్ ఈ చలన్ కేసులు, ఇతర రాజీ పడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుకోవచ్చు. కావున ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కక్షి దారులు హాజరు అయ్యి తమ కేసులను వారికీ వీలైన రోజునే సెప్టెంబర్ 28లోపు పరిష్కరించుకోగలరు అని ఎస్సై తెలిపారు. కేసులు ఉండి రాజీ పడదలుచుకున్న వారు పూర్తి వివరాల కొరకై చరవాణిలో 8712670085 ఎస్ఐ పసర, 8712670086 ఎస్‌హెచ్‌ఓ ఆఫీసును సంప్రదించవలసిందిగా తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

*తొర్రూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త,*



ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పతే_్తపురం, మాటేడు, చెర్లపాలెం, చీకటాయపాలెం, హరిపిరాల పాఠశాలలో టిపీటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావల్సి న డీఏలను వెంటనే విడుదల చేయాలని పీఆర్‌సిని, అమలు చేయాలని కేజీబివి ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొండం జనార్ధన్, కొలుపుల శ్రీనివాస్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సూరం ఉపేందర్ రెడ్డి, సంపత్, సబిహాభాను, జ్యోతి, యాకన్న, బాలు, శ్రీనివాస్, యాక మధు తదితరులు పాల్గొన్నారు.

ఏటూర్‌నాగారం వార్త

## ఏచూరి సీతారామ్ మరణం తీరని లోటు

ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి భీరెడ్డి సాంబశివ



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** ఏచూరి మరణం దేశానికే తీరనిలోటని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి భీరెడ్డి సాంబశివ అన్నారు. మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జాగటి రవి తేజ అధ్యతన శుక్రవారం ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు ముఖ్య అతిధులుగా సాంబి శివారెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎండి. దావూద్ హాజరై మాట్లాడుతూ సీతారాం ఏచూరి 1974లో ఎస్ఎఫ్ఐలో చేరి జేఎయు యూనివర్సిటీ సమస్యలపై పోరాడారని, ఎమర్జెన్సీ కాలంలో విద్యార్థి హక్కులపై పోరాడుతూనే నాటి ప్రధాని ఇందిరాగాంధీ ముందు ధైర్యంగా నిలబడి కొట్లాడారని, 1977 నుండి 1978వరకు వరుసగా మూడు సార్లు జేఎన్‌యు విద్యార్థి సంఘం అధ్యక్షులుగా పని చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 1984లో జాతీయ అధ్యక్షులుగా పని చేశారని, దేశంలో ఎస్ఎఫ్ఐ ఎ న్ని నిర్బంధాలకు గురైనా ఎ దుర్కొని బలమైన విద్యార్థి సంఘంగా అన్ని విశ్వ విద్యా లయాల్లో విజయ బాహుటా ఎగరవేసిందని తెలిపారు. విద్యార్థి సంఘంలో పని చేస్తున్న సమయంలో అనేక ఉద్యమాలును, పోరాటాల గురించి అద్యయనం చేస్తూనే ప్రపం దేశాల్లో కమ్యూనిస్టు, కార్మిక ఉద్యమాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. దేశంలో అణగారిన వర్గాలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులు సామాజిక హక్కులకై అలుపెరగని ఉద్యమాలు చేశారని, పార్లమెంట్‌లో హక్కుల కోసం రాజ్యాంగ రక్షణ కోసం ఏచూరి పోరాడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి, మండల అధ్యక్షులు ముక్కెర ధనుష్, స్వామి, హేమాన్, నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి సంస్థాగత సభ్యత్వ నమోదు

*ములుగు జిల్లా క్రైమ్ (నూగూరు వెంకటాపురం), సెప్టెంబర్ 20,*



ప్రభాతవార్త :

దేశ రాజకీయాల్లో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదులో మొదటి స్థానంలో ఉందని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ అన్నారు. శుక్రవారం బిజెపి సమావేశం రహదారుల విశ్రాంతి భవనం యందు జరిగింది. ఈ సమావేశం మండల సభ్యత్వ నమోదు కన్వీనర్ రామెల్ల రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో భద్రాచలం నియోజక కన్వీనర్ త్రినాధరావు, నాయకులు కుంజ ధర్మా, అట్లూరి రఘురాం అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు రంగా కిరాం మాట్లాడుతూ ప్రపంచంలో బిజెపి మొదటి స్థానంలో ఉందన్నారు. గత సభ్యత్వాలు 18 కోట్లు ఉండగా నేడు 20 కోట్లకు బిజెపి పార్టీ శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలు అందరు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. వాజేడు, వెంకటాపురం మండలాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. వాజేడు, వెంకటాపురం మండలాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంతో నూతన ఉత్తేజాన్ని నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సాధనపల్లి విజయ్ కుమార్, లక్ష్మీపతి, సంక హేమసుందర్, చిట్టెం ఈశ్వరరావు, అంకాల దుర్గ, కిషన్ నవీన్, తోట సతీష్, మట్టి రమేష్, కుంజ నరేందర్, రామెల్ల రాజు, నవీన్ సురేష్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆహ్లాదకరమైన విద్య అందించాలి

### ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : జిల్లా కలెక్టర్

**చిన్నగూడూరు, సెప్టెంబర్20, ప్రభాతవార్త**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, కస్తూర్బాగాంధీ పాఠశాల, ఆశీర్వాదం ప్రాంతాలను ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ స ందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో ఇంటింటి జ్వరం సర్వే నిర్వహించి సీజనల్ వ్యాదులు మలేరియా, డెంగ్యూ తదితర వ్యాదులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. వైద్య పరీక్షలు నిర్వహిస్తూ తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకొని అవసరం ఉన్నచోట వైద్య శిభిరాలను ఏర్పాటు చేయాలన్నారు. స్థానికంగా ఉన్న అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి పౌష్టికాహారం లోపం కలిగిన పిల్లలకు బాలామృతం పౌష్టిక పదార్థాలను అందించాలన్నారు. వైద్యఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ సిబ్బంది షెడ్యుల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యబోధనలు చేయాలన్నారు. మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండాలన్నారు. క్రమం తప్పకుండా పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారి హెల్త్ ప్రొఫైల్‌ను పరిశీలిస్తూ ఉండాలని సంబందిత ప్రిన్సిపల్, వార్డెన్‌లను ఆదేశించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో శానిటేషన్ నిర్వహించాలని పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డివో నర్సింహరావు, తహశీల్దారు మహబూబ్‌అలీ, ఎంపిడివో రామారావు, మరిపెడ తహశీల్దారు సైదులు, ప్రిన్సిపల్ మాధవి, డాక్టర్ రవి తదితరులు ఉన్నారు.



# పంట రుణాలు ఇవ్వాలంటూ సభలో గందరగోళం

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

కొత్త వారితో పాటు అర్హులైన ప్రతి రైతుకు పంట రుణం అందించాలంటూ చెన్నారావుపేట సొసైటి వార్షిక మహాసభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. సొసైటి 67వ వార్షిక మహాసభ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేశారు. ముందుగా సీఈవో రవి నివేదికను సభలో వినిపించారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతు సభ్యులు రుణాల మాఫీ కొత్త రుణాల మంజూరు వంటి పలు విషయాలపైన సభ దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు అన్యాయం జరుగుతుందంటూ ఇదే ఇషయంపై కొంత మంది సభ్యులు సభలో తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలన్నారు. దీనిపై పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానంతో ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.

### గోదాం నిర్మాణానికి స్థలం వితరణ: చెన్నారెడ్డి

కాగా జల్లి గ్రామంలో సొసైటి గోదాం నిర్మాంచేందుకు ఆరు గుంటల స్థలాన్ని ఉచితంగా ఇస్తున్నట్లు మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి సభలో ప్రకటించారు. ఈ ప్రాంతంలో రైతులు ఇబ్బంది పడుతున్నా గోదాం నిర్మించక పాలకవర్గం పట్టించుకోవడం లేదన్నారు. రైతులకు తాను ఎప్పుడు అండగా ఉంటానన్నారు. ప్రతి రైతుకు పంట రునం ఇవ్వాలని పేర్కొన్నారు.

### దుబారా ఖర్చులపై విచారణ చేపట్టాలి

సొసైటి పాలకవర్గం చేస్తున్న దుబారా ఖర్చులపై విచారణ చేపట్టాలని సిపిఐ మండల బాధ్యుడు పత్తి అనంతరెడ్డి అన్నారు. ఆదాయానికి ఖర్చులకు పొంతన లేకుండా ఉందన్నారు. లాభాల్లో ఉండాల్సిన సొసైటి నష్టాల్లోకి వెళుతుందన్నారు. దీనిపైప ఉన్నతాధికారులు స్పందించాలన్నారు. అలాగే సభ్యులు తీర్మాణం మేరకు కార్యక్రమాలు కొనసాగించాలన్నారు.

### రుణాల మంజూరుకు కట్టుబడి ఉన్నాం: చైర్మన్ : సత్యనారాయణరెడ్డి

కాగా సొసైటి పరిధిలోని సభ్యులకు పంట రునాలు అందించేందుకే పాలకవర్గం కట్టుబడి ఉన్నట్లు సత్యనారాయరెడ్డి సభలో ప్రకటించారు. ప్రభుత్వం నుండి ఇంకా పూర్తిగా రుణమాఫీ కాలేదన్నారు. బ్యాంకులకు వడ్డీలు చెల్లించలేక ఇబ్బంది పెడుతున్నామన్నారు. అయినప్పటికీ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రైతులకు పంట రుణాలు అందించి తీరుతామన్నారు. ఇందులో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.





# పారిశుద్ధ్యంతోనే నిత్య స్వచ్ఛత

**నల్లబెల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

అనునిత్యం క్రమంతప్పకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడితేనే నిత్య స్వచ్ఛత ఉంటుందని డీఎల్‌పీవో రాజీవ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రుద్రగూడెం, మామిండ్లవీరయ్యపల్లి గ్రామాలలో పల్లె ప్రగతి పనులను రాజీవ్‌కుమార్ పరిశీలించారు. అనంతరం గ్రామాలలోని వీదులను పరిశీలించి మాట్లాడుతూ అనునిత్యం పంచాయతీ సిబ్బంది నిత్య స్వచ్ఛత సాధ్యం కావాలంటే పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.చీ

డంపింగ్ యార్డు స్మశాన వాటిక నర్సరీ, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ దామాల నిర్వాహణపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకు ముందు ఎంపిడివో నర్సింహామూర్తి ఈ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి పసరగొండ రవి, పంచాయతీ కార్యదర్శులు సుధాకర్, పద్మనాభ స్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మల్లంపల్లి హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

**దుగ్గొండి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

మండలంలోని మల్లంపల్లి హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు జనగామ కావ్యశ్రీ, అనుముల కీర్తన రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ అన్నారు. శుక్రవారం విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ లింగమూర్తి మాట్లాడుతూ ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించబడిన స్టాప్ బాల్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచారన్నారు. సిరిసిల్ల జిల్లాలో నిర్వహించబడే రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు పాల్గొంటారని జనగామ కావ్యశ్రీ, అనుముల కీర్తనలు పాల్గొంటారన్నారు. విద్యార్థులు ఆటలతో శరీరక దారుడ్యం మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు రజిత, ఉపాధ్యాయులు రావుల దేవేందర్, మహేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసేవకు ఉపయోగించే పోలీస్ వాహనాలపై దృష్టి సారించాలి

### జిల్లా అధనపు ఎస్పి జోగుల చెన్నయ్య



**మహబూబాబాద్, సెప్టెంబర్20, ప్రభాతవార్త:**

పోలీస్ వాహనాలను నిరంతరాయంగా ప్రజాసేవలకు వినియోగించాల్సి ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని జిల్లా అధనపు ఎస్పి జోగుల చెన్నయ్య అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ వాహనాలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి మంచి కండిషన్‌లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లను ఆదేశించారు. పోలీస్ అధికారుల ఆదీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంలో భావించి ఎప్పటికప్పుడు సర్వీసింగ్ చేయిస్తూ ఇంజన్‌ఆయిల్, టైర్ల నిర్వహణ ఉత్తమ ప్రమాణాలు పాటిస్తూ డ్రైవర్లకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలని తెలిపారు. డ్రైవర్లు వారి ఆరోగ్యాన్ని సైతం కాపాడుకోవాలని నేత్ర పరీక్షలు చేయించుకోవడం ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సోమ్లు, ఆర్.ఐ అనిల్ డ్రైవర్‌లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓపెన్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో



**మహబూబాబాద్, సెప్టెంబర్20, ప్రభాతవార్త:**

ఓపెన్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అక్టోబర్ 3నుండి 7వ తేదీ వరకు ఉదయం 9 నుండి 12గంటల వరకు పదొవ తరగతి, మధ్యాహ్నం 2.30 నుండి 5.30వరకు ఇంటర్మీడియెట్ పరీక్షలు జరుగుతాయన్నారు. పదొవ తరగతికి 247మంది విద్యార్థులు, ఇంటర్మీడియెట్‌కు 290మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారన్నారు. పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్ష జరిగే ప్రాంతంలో 144సెక్షన్ అమల్లో ఉంటుందని, జీరాక్స్ సెంటర్లు మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని, త్రాగునీటి వసతితో పాటు వైద్య శిభిరాలు నిర్వహించాలన్నారు. పోలీస్, రెవెన్యూ, విద్యాశాఖ, పోస్టల్, విద్యుత్, మున్సిపల్, మెడికల్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, విద్యుత్‌శాఖ ఎస్.ఈ నరేష్, డియంహెచ్‌వో మురళీధర్, డిపిఆర్‌ఓ రాజేంద్రప్రసాద్, టౌన్ సిఐ దేవేందర్, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# విధినిర్వహనలో బదిలీలు సహజమే

**కొత్తగూడ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

ప్రతి ఉపాధ్యాయులు పాఠశాలలోని విద్యార్థుల ఆలనా పాలనా చూస్తూ ప్రతి విధ్యార్థిని అభివృద్ధి పథంలో నడిపించే వ్యక్తి ఒక్క ఉపాధ్యాయుడికే సాధ్యమని గిరిజన బాలికల సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మిడి రవిందర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం బాలికల పాఠశాలలో వీడుకోలు సమావేశం నిర్వహించి బదిలీ పై వెళ్లిన,నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు శాలువాలతో సన్మానం చేసి జ్ఞాపికలను అందజేశారు.రాజమ్మ,రమాదేవి,సుగుణ,శ్రీలత,విజయ,వెంకటలక్ష్మీ,ఉమరాణీ,సంధ్య,విజయలక్ష్మి,స్వరూప,సీతమ్మ,పద్మ పాలొన్నారు.




# భూగర్భ డ్రైనేజీ, వరద నీటిపారుదల వ్యవస్థకు డిపిఆర్ రూపొందించండి

### నగర మేయర్ గుండు సుధారాణి.. పాల్గొన్న కమిషనర్, వివిధ శాఖల అధికారులు

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరంలో చేపట్టనున్న భూగర్భ, డ్రైనేజీ వరద నీటిపారుదల వ్యవస్థ ఏర్పాటు కోసం డిపిఆర్‌ను రూపొందించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వరద నీటి పారుదల నీటి సరఫరా వ్యవస్థ సమగ్ర మాస్టర్ ప్లాన్‌పై బెంగుళూరుకు చెందిన శుభ్ కన్సల్టెన్సీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడేతో కలిసి మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద మహానగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి బహుముఖ వ్యూహాలను అమలు చేస్తున్నారని, మౌళిక సదుపాయాల కల్పనతో పాటు సిటీ ఇమేజ్‌ను పెంచేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించుటకు ఆదేశాలు జారీ చేసిన మేరకు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయుటకు కన్సల్టెంట్‌లను ఆహ్వానించడం జరిగిందని, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పని చేసినపుడే భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ సఫలం అవుతుందని, ఆయా విభాగాల భాగస్వామ్యం అయిన వారి సూచనలు, సలహాలు పరిగణనలోకి తీసుకోవడం ద్వారా సర్వే కోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లినపుడు సమస్య సులభంగా అవగతం అవుతుందన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ వారి సహకారంతో ముందుకెళితే భూసేకరణ వంటి అంశాల్లో ఇబ్బందులు ఉండవని ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు వేలకోట్ల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యుజిడి) ఏర్పాటు జరగాలని, స్మార్ట్ సిటీ ద్వారా కొత్త రోడ్డులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేవలం ప్రాథమిక స్థాయిలో సంబంధిత అధికారులకు భూగర్భ డ్రైనేజీ, వరద నీటిపారుదలపై అవగాహన కోసం మాత్రమే ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని, పూర్తిస్థాయిలో ఉన్నతాధికారులు స్టేక్ హోల్డర్సును భాగస్వామ్యం చేస్తూ త్వరలో విస్తృత స్థాయిలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు మేయర్ తెలిపారు.

కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ నగరంలో యుజిడి ఏర్పాటుకు డిపిఆర్ రూపొందిస్తున్న తరుణంలో వివిధ డిపార్టుమెర్‌లకు చెందిన అధికారులు, యుజిడి ఏర్పాటులో ఆయా విభాగాలకు చెందిన అంశాలపై అవగాహన కలిగి ఉండి అమూల్యమైన సూచనలు, తాజా సమాచారం అందజేయాలని కోరారు.

భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుపై ఎనినడిసిఎల్, ఆర్అండ్‌బి, టౌన్‌ప్లానింగ్, బల్దియా ఇంజనీరింగ్, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ, ట్రాఫిక్ పోలీసు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఇరిగేషన్, ఎన్ఐటిలకు చెందిన అధికారులు ప్రాథమికంగా వారి అభిప్రాయాలు వెలుబుచ్చారు. శుభ్ కన్సల్టెన్సీకి చెందిన ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా నగరంలో వారు చేపట్టబోయే సర్వే, అంశాలను గురించి కూలంకషంగా వివరించారు.

ఈ కార్యక్రమంలో సిజిఎం ఆపరేషన్స్ కిషన్, కుడా సిపిఓ ఆజిత్ రెడ్డి, సిఎంహెచ్‌ఓ డా.రాజేష్, సెక్రటరీ విజయలక్ష్మి, ఇన్‌ఛార్జి ఎస్ఈ రాజయ్య, ఇన్‌ఛార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడెకర్, ఎన్‌పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదన్‌రావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ శ్రీనివాసరావు, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ట్రాఫిక్ ఎసిపి సత్యనారాయణ, పిసిబి ఈఈ సునీత, ఆర్‌బి సురేష్ బాబు పాల్గొన్నారు.






# తడి,పొడి చెత్త వలన కలిగే లాభనష్టాలపై అవగాహన

### పాల్గొన్న కార్పొరేటర్ దిడ్డి కుమార స్వామి



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా వరంగల్ మహానగర పాలక సంస్థతో కలిసి ఐటిసి వావ్ అలాగే శ్రీఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 34వ డివిజన్ శివనగర్‌లోని ఏకశిల డిజి హైస్కూల్ పాఠశాలలో విద్యార్థులకు వావ్ పీల్డ్ కోఆర్డినేటర్ పవన్ తడి, పొడి హానికరమైన చెత్త గురించి వివరించి వాటిని వేరు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలకు కలిసి వేయడం వలన జరిగే అనర్థాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి హాజరై ప్రారంభించారు. అదేవిధంగా సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ని వాడడం వలన కలిగే అనర్థాల గురించి వివరించి విద్యార్థులే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పాఠశాల నుంచి శివనగర్ చౌరస్తా వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించి మానవ హారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ లింగాల కుమార స్వామి, పాఠశాల డైరెక్టర్ కొండల్ రెడ్డి, శానిటరీ జవాన్స్ కుమార్, సురేందర్, ఉపాధ్యాయులు, ఆర్పీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంజిఎంపై కలెక్టర్ ప్రత్యేక ఫోకస్

### ఆస్పత్రిలో ఆధునాతన పరికరాలు

### ముందుకొచ్చిన పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

### వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

వరంగల్ ఎంజిఎం ఆస్పత్రిపై కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఛాంబర్‌లో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎంజిఎం ఇన్‌ఛార్జి సూపరిటెండ్ మురళీ, ఆర్ఎంఓ మురళీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ డిజిఎం సమ్మయ్యతో కలిసి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పలు అంశాలపై సమీక్షించారు. ఈ సమీక్షలో సిఎస్ఆర్ పనుల కింద వైద్య పరికరాలు సరఫరా చేయుటకు పవర్ గ్రిడ్ ముందుకు వచ్చిందని అందుకు జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు. ఇందులో భాగంగా ఎంజిఎం ఆస్పత్రిలో ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన కావల్సిన పరికరాల వివరాల నివేదికలు సమర్పించవలసిందిగా ఎంజిఎం సూపరిటెండెంట్ మురళీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకట రమణ, వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, పవర్ గ్రిడ్ జూనియర్ ఇంజనీర్ సిహెచ్.సంపత్, పోలీసు అధకారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రయాణికులకు సేవ చేయడమే మా కర్తవ్యం

### ఆర్టీసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను

**ప్రభాతవార్త- బాలసముద్రం:**



హనుమకొండ బస్టేషన్‌లో కర్టసిడే సందర్భంగా వరంగల్ ఆర్టీసి రీజినల్ మేనేజర్ డీ.విజయభాను ప్రయాణికులతో సంభాషించారు. ఈ సందర్భంగా ఆయన ప్రయాణికులకు పుష్పాలు అందజేస్తూ సాదరంగా శుభాకాంక్షలు తెలిపారు. హనుమకొండ బస్టాండ్‌లో పాయింట్ మీద ఉన్నటువంటి బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులందర్ని రీజినల్ మేనేజర్ కలుసుకొని బస్సులలో ప్రయాణ సౌకర్యాలు ఎలా ఉన్నవి అని ప్రయాణికులందరితో మాట్లాడుతూ ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి ఆర్టీసిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమం సిబ్బంది, ప్రయాణికుల మధ్య సౌహార్ధాన్ని, ఆత్మీయతను పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రయాణికుల అనుభవాన్ని మరింత మెరుగుపరచడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగు అని ప్రయాణికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గురించి ప్రయాణికుల నుంచి మంచి స్పందన రావడం విశేషం. ఈ కార్యక్రమంలో డిప్యూటి రీజినల్ మేనేజర్ ఆపరేషన్స్ కేశరాజు, భాను కిరణ్, వరంగల్ వన్ డిపో మేనేజర్ వరంగల మోహన్‌రావు, హనుమకొండ డిపో మేనేజర్ ధరమ్‌సింగ్‌లతో పాటు వరంగల్ వన్ డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్‌కుమార్, హనుమకొండ బస్టాండ్ స్టేషన్ మేనేజర్ నిర్మల ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక కొండా లక్ష్మణ్ బాపూజీ

### నగర మేయర్ గుండు సుధారాణి

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**



తెలంగాణ బడుగు, బలహీన వర్గాల చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా కొండా లక్ష్మణ్ బాపూజీ నిలిచారని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ వర్ధంతి సందర్భంగా దేశ స్వాతంత్ర్యమంలో తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో ఆయన చేసిన పోరాటం, త్యాగ నిరతిని మేయర్ స్మరించుకున్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మాకంగా ప్రారంభించిన ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కొండాలక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి వారికి ఘనమైన నివాళి ఆర్పించారని మేయర్ గుండు సుధారాణి తెలిపారు. తెలంగాణ వాదానికి మారుపేరైన బాపూజీ ప్రజల గుండెల్లో సదా కొలువై ఉంటారని మేయర్ తెలిపారు.

# పత్రాలు లేని వాహనాలు సీజ్ చేస్తాం



**కొత్తగూడ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

నెంబర్ ప్లేట్,బండి లైసెన్స్,ఇన్సూరెన్స్ ఎటువంటి పత్రాలు లేకుండా వాహనాలు రోడెక్కితే సీజ్ చేయడం జరుగుతుందని గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె బాబురావు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో వాహనాల తనిఖీలు చేపట్టారు.నెంబర్ ప్లేట్ లేని వాహనాలను మరిము ఇన్సూరెన్స్ లేని వాహనాలను 11 సీజ్ చేశామని తెలిపారు.ద్వీచక్ర వాహనాదారులు హెల్మెంట్ ధరించకుండా ఉన్న వాహనదారులకు ఈ చాలన్ కేసులు నమోదు చేయడమైనదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ ఎస్సై పి కుశకుమార్,గంగారం ఎస్సై బి రవి కుమార్ సిబ్బందితో పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఈవో మోహన్‌బాబు

*జనగామ టౌన్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాను మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఈవో ఎస్.మోహన్‌బాబు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోగల పాలకుర్తి శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి ఇన్‌చార్జి ఈవోగా బాధ్యతలు తీసుకున్నారు. ఈసందర్భంగా ఈవో మోహన్‌బాబు ఆలయ అర్చకులు డీవీఆర్ శర్మతో కలిసి కలెక్టర్ రిజ్వాన్‌భాషాను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందచేశారు.

## బాలికలు ధైర్యంగా ఉండాలి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :*



కౌమార బాలికలు ధైర్యంగా ఉండాలని ఏసీడీపీవో సత్యవతి తెలిపారు. శుక్రవారం పోషణమాసం సందర్భంగా బచ్చన్నపేట ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏసీడీపీవో సత్యవతి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌమారబాలికలు తీసుకోవాల్సిన పోషకాహారం, జాగ్రత్తలు, పర్సనల్ హైజన్ గురించి వివరించారు. బాలికలు పౌష్టికాహారం కోసం సమతుల ఆహారం తీసుకోవాలని తెలియచేశారు. అదేవిధంగా ప్రొటెక్షన్ కోసం హెల్ప్‌లైన్స్ 1098, 181 ల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భారతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మనోహర, అంగన్‌వాడీ టీచర్స్ కవిత, వనజ, జ్యోతి, లక్ష్మీ, భాగ్య, బాలికలు పాల్గొన్నారు.

## 11క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలిస్తున్న సుమారు 11క్వింటాళ్ల రేషన్ బియ్యంను పట్టుకున్నట్లు ఎస్‌ఐ డి.నరేష్‌యాదవ్ తెలిపారు. రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపురంలో పోలీసులు శుక్రవారం పెట్రోలింగ్ చేస్తుండగా టీఎస్ ఇహెచ్ 6775నంబరుగల టాటా ఏసీ వాహనంలో యాదాద్రి జిల్లా రాజపేట మండలంలోని పుట్టగూడెంకు చెందిన మాలోతు వెంకటేశ్, భూక్య రమేష్ ఖిలాషాపురంలో కొనుగోలు చేసి నిల్వ చేసిన బియ్యంను కత్తి రమా ఇంటివద్ద 11క్వింటాళ్ల రేషన్ బియ్యంను టాటాఏసీ వాహనంలో లోడ్ చేస్తుండగా పోలీసులు గుర్తించారు. ఈమేరకు వారిని విచారించగా అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు తెలిపారు. దీంతో బియ్యంతో ఉన్న టాటాఏసీ వాహనం పోలీస్‌స్టేషన్‌కు తరలించి వారిపై కేసునమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. బియనయం విలువ రూ.28వేల పై చిలుకు ఉంటుందన్నారు. నిషేధిత గుట్కాలు, గంజాయిలాంటి మాదకద్రవ్యాలు, రేషన్‌బియ్యం తరలించడం నేరమని ఆయన హెచ్చరించారు.

## లాదళ్ల సాత్విక ఎఫ్ఫీకి అభినందనలు తెలిపిన పలువురు

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :*



కేయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల సీఎస్ఈ ఫైనల్ ఇయర్ విద్యార్థిని లాదళ్ల సాత్విక ఎఫ్ఫీకి ఆస్ట్రేలియా ఖండంలోని పెర్త్ నగరంలో వచ్చేనెల అక్టోబరు 3నుంచి 4మధ్య నిర్వహించు ప్రతిష్టాత్మక వరల్డ్ రిసెర్చ్ ఫోరం వారి ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ రీసెంట్ చాల్లెంజ్స్ ఇన్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ-2024 సమావేశంలో ఆన్ ఇంప్రూవ్డ్ రాన్డమ్ ఫారెస్ట్ ఆల్గోరిథమ్ ఫర్ ఫెటల్ హెల్త్ క్లాసిఫికేషన్ అనే అంశంపై పరిశోధనపత్రం సమర్పణకు అవకాశం వచ్చిందని, దీనికి సంబంధించిన ఇన్విటేషన్ వరల్డ్ రీసెర్చ్ ఫోరం ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెక్రటరీ డాక్టర్ ఫ్రాంక్ హోవర్డ్ నుంచి లాదళ్ల సాత్విక ఎఫ్ఫీ కి అందినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భిక్షాలు ఒక ప్రకటనలో తెలిపారు. లాదళ్ల సాత్విక ఎఫ్ఫీని రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డితో పాటు మహిళా ఇంజనీరింగ్ కళాశాల పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు అభినందించారు.

## ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించాలి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :*



పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించాలని, తప్పుల తడక లేకుండా సరిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి స్వరూపరాణి అన్నారు. శుక్రవారం మండలంలోని కొడ్వటూరు సిద్దేశ్వర స్వామి దేవస్థానంలోని సిద్దేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం మండలకేంద్రంలోని జీపీ ఆవరణలో ఎంపీడీవో మల్లికార్జున్ అధ్యక్షతన పలు గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఓటరు జాబితాపై స్వచ్ఛత కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024 జీపీ వార్డు ఓటరు జాబితా ప్రచురణపై పార్టీల నాయకులకు ముందస్తుగా తెలుపడం జరిగిందని, పంచాయతీ పరిధిలోని వార్డు వారీగా ఒకే కుటంబంలో ఆ కుటుంబ సభ్యులు అందరూ జాబితాలో ఉండేలా సవరణ చేయాలని, వార్డులోని వారందరూ ఒకేబూతులో ఓటువేసే విధంగా జాబితారూపొందించాలని సూచించారు. జిల్లా అధికారులు రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితా తప్పుల తడకగా ఉందని పలుపార్టీల నాయకులు సమావేశంలో తెలిపిన మేరకు ఈనెల 21వరకు జాబితాపై అభ్యంతరాలను స్వీకరించి ఈనెల 28న తుది జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. గతంలో ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సవరించేందుకు పోలింగ్ బూత్‌ల వారీగా బీఎల్‌ఓలు సర్వే చేపట్టినప్పటికీ ఎలాంటి మార్పు కనిపించడం లేదని, జాబితాలో కొందరి ఓటర్ల పేర్లు తండ్రి, భర్తపేర్లు తప్పుగా నమోదయ్యాయని, ఒక్కొక్కరికి రెండేసి ఓట్లతోపాటు మృతిచెందిన వారి వివరాలు జాబితానుంచి తొలగించలేదని, అలాంటి పొరపాట్లు రాకుండా జాబితా సరిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి మాజీమంత్రి

*పాలకుర్తి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :*



మండలంలోని మల్లంపల్లి గ్రామంలో సీనియర్ జర్నలిస్టు జిలకర శ్రీనివాస్ కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం సందర్శించి పరామర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటామని దయాకర్‌రావు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్, మాజీ ఎంపీపీ నల్లనాగిరెడ్డి, మల్లంపల్లి అధ్యక్షుడు పోశాల వెంకన్న పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## రేషన్‌బియ్యం అక్రమంగా అమ్మితే చర్యలు తప్పవు

*పాలకుర్తి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :*



రేషన్‌బియ్యం అక్రమంగా అమ్మితే చర్యలు తప్పవని తహసీల్దార్ శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని రేషన్‌డీలర్లతో కలిసి అత్యవసర సమావేశంను డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్‌రెడ్డి, ఆర్ఐ రాకేష్ లతో కలిసి తహసీల్దార్ శ్రీనివాస్ నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రేషన్‌షాపులో ముందు రేషన్‌షాపు బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ రేషన్‌షాపులో తప్పనిసరిగాస్టాక్‌బోర్డు ధరలు పట్టిక షాపు బోర్డులను డీలర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రేషన్ సరుకులు పంపిణీలో పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం నిరుపేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం కార్డుదారులు అమ్మినా కొనుగోలు చేసినా చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఎవరైనా రేషన్ బియ్యం కొనుగోలు చేసినట్లు తన దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రేషన్‌డీలర్లు తహీసల్దార్ శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రేషన్‌డీలర్ల సంక్షేమసంఘం వర్కింగ్‌ప్రెసిడెంట్ కమ్మగాని రమేష్‌గౌడ్, మండల అధ్యక్షుడు చత్రు, వెంకటేశ్వర్లు, నారాయణ, మధుసూదన్, పార్వతి సోమేశ్వర్ కుమార్, ఆంజనేయులు, డీలర్లు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణీ కార్యక్రమం

*తరిగొప్పుల, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :*



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతీ సోమవారం తరిగొప్పుల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించబడుతాయని తహసీల్దార్ నాగేశ్వర చారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. మండల ప్రజలు, రైతులు ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని దరఖాస్తు రూపంలో అందించి సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ సూచించారు.

## బాలికలు సమతుల ఆహారం తీసుకోవాలి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

బాలికలు సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని సీడీపీవో ఫ్లొరెన్స్ సూచించారు. శుక్రవారం చిల్పూరు మండలం రాజవరం గ్రామంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో పిల్లలకు పరిశుభ్రత, పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా బాలికలు ఆకుకూరలు, కూరగాయలు తినాలని, బాల్య వివాహాలు చేసుకోవద్దని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించి పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని తెలియచేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మల్లీశ్వరి, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి, టీచర్లు అరుంధతి, శ్రీలత, లలిత, యాదమ్మ పాల్గొన్నారు.



# అన్నదాతకు మాఫీ కాని రుణం

**-అధికారుల చుట్టూ**

**తిరుగుతున్న పట్టించుకోని వైనం**





*నల్లబెల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో కొంత మంది రైతులు ఈ రుణమాఫికి అర్హులైనప్పటికి వ్యవసాయ అధికారులు, బ్యాంకు అధికారుల నిర్లక్ష్యమా.? లేక పత్రాలలలో తప్పిదమా తెలియదు. దీంతో అర్హులైన రైతుకు రుణమాఫీ పథకం అందని ద్రాక్ష పండుల మారిన సంఘటన మండలంలోని రామతీర్థం గ్రామంలో చోటుచేసుకుంది. బాదిత రైతు కథనం ప్రకారం మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన గుర్రపు శ్రీనివాస్ నర్సంపేట పట్టణంలోని ఎస్‌బిఐ బ్యాంకులో వ్యవసాయ పంట రునం తీసుకున్నాడు ఈ నేపథ్యంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఏక కాలంలో రైతులకు పంట రుణం సుమారు రెండు లక్షల వరకు మాఫీ చేసే పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేసింది. ఈ బాధిత రైతు సంబంధిత బ్యాంకులోని వ్యవసాయ రుణం రూపాయలు 170354 రూపాయలు ఉన్నప్పటికి రుణమాఫీకి అర్హత ఉన్న తనకు రుణమాఫీ కాకపోవడం బాదాకరమని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరష్కారం కోసం బాధిత అన్నదాత అటు బ్యాంకు చుట్టు ఇటు వ్యవసాయ అధికారి కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలాతిరినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. మరోపక్క అటు బ్యాంకు అధికారి ఇటు వ్యవసాయ అధికారి మీ ఆధార్ కార్డులో తప్పిదం ఉంది మీరు సరిచేసుకొని రండి అని దాటవేసే ప్రయత్నం చేశారే తప్పా తమ సమస్యను పరిష్కరించడం లేదని అన్నదాత ఆవేదన వ్యక్తం చేశాడు. తమ పేరుతో ఆధార్‌కార్డు సరిగ్గా ఉండటంతో పాటు నెంబర్ సైతం సరిగ్గా ఉన్నప్పటికి ఏదో ఒక్క సాకుతో తనను ఇటు బ్యాంకు అధికారులు, అటు వ్యవసాయ అధికారులు కార్యాలయాల చుట్టు తిప్పుకుంటున్నారే తప్పా సమస్య పరిష్కారం చేయకుండా ప్రభుత్వం అందించిన రుణమాఫీ పథకాన్ని అందని ద్రాక్ష పండులాగా చేస్తున్నాడని బాధిత రైతు వాపోయాడు. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ, బ్యాంకు అధికారులు ఈ రైతు సమస్యను పరిష్కరించి రుణమాఫీ అందేలా చూడాలని కోరారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## తల్లులు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి

*నర్సంపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*



నర్సంపేట సెంటర్లో పోషణ మాసం పోషకాహార వారోత్సవాలో భాగంగా శుక్రవారం తల్లులకు మీటింగ్ నిర్వహించారు. తల్లులక పోషక విలువలు గురించి ఎలాంటి ఆహారం తీసుకోవాలి ఇంటి ఆవరణలో దొరికే కూరగాయాలు ఆకుకూరల్లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయి అని సూపర్వైజర్ రమాదేవి వివరించారు. డాక్టర్ నాగమణి తల్లులకు బాలమృతం ఎలా తినిపించాలి తినిపించడం వలన కలిగే లాభాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శిరీష, డి.రాధా, డి.పద్మ, పి.సునీత, జై కొమురమ్మ, ఏఎన్ఎం సునీత, ఆశాలు సరిత, విజయ, మంజుల, ఆయా ఎం.చంద్రకళ, గర్భిణీలు బాలింతలు బాలమృతం పిల్లల తల్లులు ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓజోన్ దినోత్సవం

**-బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం**

*నర్సంపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*



ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నర్సంపేట రసాయన శాస్త్ర విభాగం ఓజోన్ దినోత్సవం 16 సెప్టెంబర్ 2024ను పురష్కరించుకొని నిర్వహించిన క్విజ్,వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం కళాశాల ప్రదానాచార్యులు ప్రొఫెసర్ మల్లం నవీన్ ద్వారా బహుమతి ప్రధానోత్సం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఓజోన్ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను అతి ఏ విధంగా మానవాళికి సూర్యరశ్మి నుండి వెలువడే యువి(అతినిలేలోహిత) కిరణాల నుండి ఎలా రక్షిస్తుందో 16/09 ఓజన్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.బైరి సత్యనారాయణ విద్యార్థులు ఓజోన్ పరిరక్షణ అంశాల పట్ల అవగాహన కలిగి ఉండి తధానుగుణంగా నడుచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్త డా.కందాల సత్యనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ ఎస్.కమలాకర్, స్టాఫ్ సెక్రెటరీ డా.యమ్.సోమయ్య, అధ్యాపకులు మయ్ కె రహీం ఉద్దీన్, డా.యమ్.రాంబాబు, డా.డి.సంధ్య, డా.బి.గాయత్రి, ఎస్.రజిత, డా.వి.పూర్ణచందర్, వీరన్నా, గణేష్, రమేష్, గ్లోరీ, మాధవి, నిజాం, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన పిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి

*నెక్కొండ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

మండలంలోని దీక్షకుంట్ల గ్రామానికి చెందిన మేర్గు శివ సొంతంగా వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకున్నారు. వాటర్ ప్లాంట్‌ను పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ప్రారంభించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, చల్ల పాపిరెడ్డి, మేర్గు విజయ్, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్‌రెడ్డి, దీక్షకుంట్ల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మేర్గు కుమారస్వామి, నాయకులు పులి నవీన్, రాంబాబు, మడుగూరి రమేషన, బుడిమె రాజు, ఎల్ఐసి ఏజెంట్ పులి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## చట్ట సభల్లో బీసీల రిజర్వేషన్లను పెంచాలి

**- సోల్తి సారయ్యగౌడ్**

*నర్సంపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*



స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేలషన్లు పెంచాలని మూడు సంవత్సరాల ఫీజు బకాయిలు చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జి సోల్లి సారయ్యగౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కృష్ణవేణికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సారయ్యగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నప్పటికి కుల గణన చేయలేదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానం ప్రకారం బీసీ రిజర్వేషన్లను 22 నుంచి 42 శాతానికి పెంచాలని మూడు సంవత్సరాల ఫీజు బకాయిలు రూ.4500 కోట్లు వెంటనే విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశ వ్యాప్తంగా జరిగిన బహిరంగ సభల్లో కుల గణన జరుపుతామని, విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు పెంచుతూ బీసీల సంక్షేమానకి బడ్జెట్ కేటాయిస్తామని దేశ ప్రజల అభిమానం చురగొంటుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి కార్యచరణ చేపట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నీలారపు నరేందర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సాంబరాజు మల్లేషం, బీసీ ఐక్యవేదిక నాయకుడు వెంకట్, సురేష్, బొనగాని రవీందర్, ఉప్పల రాజేష్, శ్రీధర్, శ్రీనివాస్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలి

*దుగ్గొండి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*



విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, మండలంలోని మల్లంపల్లి హైస్కూల్‌లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. పాఠశాలకు విద్యార్థులు వచ్చే విధంగా చేయాలన్నారు. విద్యార్థుల నైపుణ్యం పెంపొందించే విధంగా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జ్యోతిలక్ష్మి ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు రావుల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార లోపంతో ఉన్న పిల్లలను గుర్తించాలి

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*



పౌష్టికాహర లోపంతో ఉన్న పిల్లలను సకాలంలో గుర్తించడం ద్వారా వారు శారీరకంగా మానసికంగా ఎదిగేటట్లు చూడవచ్చని సిడిపివో మధురిమ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి అంగన్వాడీ ఉపాధ్యాయులకు ఆశా కార్యకర్తలకు కన్వర్జెన్సీ సమావేశంలో వారు మాట్లాడుతూ ఐసీడీఎస్, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సరోజ మాట్లాడుతూ 0-5 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలు తక్కువ బరువుతో పాటు మానసిక శారీరక ఎదుగదల సరిగ్గా లేని వారిని గుర్తించి వారికి పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఎంపిడివో శ్రీవాణి మాట్లాడుతూ పిల్లలకు మిల్లెట్స్‌తో తయారు చేసిన ఆహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపివో శ్రీదేవి, హేమలత, సీహెచ్‌వో భద్రయ్య, ఎంపీవో శ్రీధర్, హెల్త్ సూపర్‌వైజర్లు ప్రేమలత, సువార్త, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రాధ, పారిజాతం, వైద్య సిబ్బంది అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*నర్సంపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

నేడు పట్టణ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండనున్నట్లు ట్రాన్‌కో ఏఈ ఆర్ శ్రీధర్ ఒక ప్రకటణలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 11 గంటల నిమిషాల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని ఆయన పేర్కొన్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-బిజేపి క్రమశిక్షణ కమిటీ**

**వైస్ చైర్మన్ రాజమౌళి గౌడ్**

*చిట్యాల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*



ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజేపి రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపురి రాజమౌళి గౌడ్ పిలుసపునిచ్చారు. ఈమేరకు మండలకేంద్రంలోని బిజేపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఆపార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ రాజమౌళి గౌడ్ హజరై మాట్లాడారు. జాతీయ స్థాయిలో భారతీయ జనతా పార్టీ మేరకు ప్రతి మూడేళ్లకోసారి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని, ఆతర్వాత సంస్థ గత ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ సంక్షేమ పథకాన్ని అందిపుచ్చుకున్న ప్రజలు పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని, వారందరినీ పార్టీలోకి ఆహ్వానించాలని కోరారు. దేశం, ధర్మం కోసం పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. పార్టీకి మద్దతుగా నిలవాలంటే 8800002024నెంబర్ కి మిస్డ్ కాల్ ఇచ్చి ప్రభుత్వానికి మద్దతు పలకాలని ఆయన కోరారు. సమావేశంలో బిజేపి ఓబిసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, పిల్లి అనిల్, సీనీయర్ నాయకులు సుద్దాల వెంకన్న, రాఘవరెడ్డి, గుండా సురేష్, రాయని శ్రీనివాస్, మైదం శ్రీకాంత్, వల్లాల ప్రవీణ్ కుమార్, చిన్నవేని సంపత్, అనుప మహేష్, గోపగాని రాజు, కచ్చు కుమార్, సారంగపాణి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*కాటారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

33కేవీ కాటారం, ధన్వాడ సబ్‌స్టేషన్ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కారణంగా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుంది విద్యుత్ శాఖ కాటారం ఏఈఈ బత్తిని మేఘూనాథ్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు కాటారం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని తెలిపారున. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులందరూ విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఏఈఈ బి.మేఘూనాథ్ కోరారు.

## వీది కుక్కల స్వైర విహారాన్ని నివారించాలి

*నల్లబెల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*



గ్రామాలలోని వీదులలో ప్రజలను భయాందోళనకు గురి చేస్తూ ఆపై ప్రజలపై దాడి చేస్తున్న వీది కుక్కల స్వైర విహారాన్ని వెంటనే నివారించాలని వివిధ సంఘాల నాయకులు శుక్రవారం ఎంపిడివో నర్సింహమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక వరంగల్ జిల్లా అధ్యక్షుడు అడ్డ రాజు, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో అన్ని వీధులలో వీది కుక్కల సంతతి పెరగడంతో పాఠశాలకు వెళ్లే చిన్నారులు, వృద్దులు, బాటసారులు వీదుల్లోకి రావాలంటే భయాందోళనకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గత సంవత్సర కాలం నుండి వీది కుక్కల దాడిలో ప్రజలు గాయాలపాలైన ఆసుపత్రుల పాలైన సంఘటనలు చోటుచేసుకున్నాయని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వీది కుక్కల సైర్వ విహారాన్ని అరికట్టి మండల ప్రజలను కుక్కల భారి నుండి కాపాడాలని వారు కోరారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్‌ను అందించిన పూర్వ విద్యార్థులు

*ఖానాపురం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*



ఖానాపురం హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు 1970-80 బ్యాచ్ పూర్వ విద్యార్థులు గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ సుబ్బారావు, మహాలక్ష్మి ఆటోమొబైల్స్ షాపు నిర్వాహకులు, బీటెక్ ఫ్యాల్టీ ఐనారెడ్డి పెద్దరంగారెడ్డి, వీరమల్ల రాములు తదితర స్నేహితులు కలిసి స్టడీ మెటీరియల్స్‌ను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉత్మ ఫలితాలు సాధించాలని 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి 50వేల రూపాయలను అందించారు. హైస్కూల్ హెచ్‌ఎం డీ.విజయ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, కరన్, శశిధర్, రామ్మోహన్, సోమలక్ష్మి, సీఆర్‌పీ తండా రమేష్, సీసీ శశిధర్‌లు పాల్గొన్నారు.

## వృద్ధురాలు మృతిపట్ల విచారం

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

చెన్నారావుపేట మండలం అక్కల్‌చెడ గ్రామ శివారు లచ్చినాయక్‌తండాలో బోడ అంజలి అనే వృద్ధురాలు మృతిపట్ల కాంగ్రెస్ నాయకులు విచారం వ్యక్తం చేశారు. అంజలి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అద్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, కుటుంబ సభ్యులని పరామర్శించి వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించారు. వీరి వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని, రమేష్, బాదావత్ వీరునాయక్, భూక్య సురేష్, ముత్యం భద్రయ్య, బోనగిరి స్వామి, లావుడ్య వెంకన్న, భూక్య రవి, ఆకుల అశోక్, బాలునాయక్, పూల్‌సింగ్, షేక్ కయాజ్, తేజావత్ శివ, భూక్య రాజు, బాలునాయక్, సురేష్, దేవేందర్, వీరు వీరన్న, బావుసింగ్, భానుప్రసాద్, వీరు బోడ పూల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నిధులు విడుదల కాకుండా పనుల్లో సఫలితం ఎలా..!

**-ఎన్నాళ్లు జేబులో నుండి డబ్బులు వెచ్చించాలి**

**-పంచాయతీ కార్యదర్శులు**

*నల్లబెల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*



గత రెండున్నర సంవత్సరాల కాలం రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ నిధులు విడుదల చేయకపోవడం గత ఏడాదిన్నర కాలం నుండి కేంద్ర ప్రభుత్వం అందించే పంచాయతీ నిధులు విడుదల కాక పోవడంతో పనుల్లో సఫలితం ఎలా జరుగుతుందని నల్లబెల్లి గ్రామంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఇటు కేంద్ర ప్రభుత్వం పంచాయతీ అభివృద్ధి నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ స్థానిక ఎంపిడివో నర్సింహమూర్తికి శుక్రవారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు ధర్మేందర్ మాట్లాడుతూ గ్రామాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రమం తప్పకుండా పంచాయతీ నిధులు విడుదల చేయాల్సి ఉండగా గత కొంత కాలంగా నిధులు విడుదల చేయకపోవడంతో పంచాయతీ కార్యదర్శుల జేబులో నుండి డబ్బులు వెచ్చించే పరిస్థితులు నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏదో ఒకటి రెండు రోజులు అయితే ఈ వ్యయం భరిస్తామే తప్పా దీర్ఘకాలికంగా ఇలా మా సొంత డబ్బులు వెచ్చించాలంటే తాము రోడ్డున పడి అప్పుల పాలు కావాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన వాపోయారు. గ్రామాలలో అన్ని పనులకు సంబందించి నగదు రహితంగా ఉండటం వల్ల అక్కడక్కడ అప్పులు తీసుకొచ్చి గ్రామాల్లో పారిశుద్ధ్యం, నీటి సరఫరా, ట్రాక్టర్లకు డిజిల్‌ల అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి ఒత్తిళ్లతో కార్యదర్శుల ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తుందని ఆయన పేర్కొన్నారు ప్రభుత్వానికి తమ గోడును తెలియజేసేందుకు ఎంపిడివో ద్వారా ఈ వినతిపత్రాన్ని అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సుధాకర్, పద్మనాభస్వామి, ముస్తఫా, శాంత, రజిత, మౌనిక, శ్రావణ్, శ్రీకాంత్, సంతోష్, వీరస్వామి, అనిల్, పాల్గొన్నారు.

## జయముఖి కళాశాలలో ఫార్మా కోవిజిలెన్స్‌పై అవగాహన సదస్సు

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

ముగ్ధుంపురంలోని స్థానిక జయముఖి ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ఫార్మకోవిజిలెన్స్‌పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి విద్యార్థులకు క్షయవ్యాది మందుల వల్ల వచ్చే దుష్ప్రభావలాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన స్మిత, రోగులు, ఈ దుష్ప్రభావల గురించి అప్రమత్తంగా ఉండి వెంటనే వైద్యులను ంప్పదించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ వాసుదేవమూర్తి మాట్లాడుతూ ఆసుపత్రుల్లో పనిచేసే నర్సులు డాక్టర్లు, ఫార్మసిస్టులకు ఈ అంశంపై అవగాహన కల్పించాలని, అలాగే నియంత్రణ సంస్థలకు ఈ సమాచారాన్ని అందించాలని అన్నారు. డా.నిషత్, అశ్విన్, సంతోష్, అనిల్, రాకేష్, పాల్గొన్నారు.

## స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**-డిఎల్‌పిఓ వీరభద్రయ్య**

*కాటారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*



గ్రామా స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డిఎల్‌పిఓ వీరభద్రయ్య అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో స్వచ్ఛత హీ కార్యక్రమంలో డిఎల్‌పిక్ష వీరభద్రయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామాలు స్వచ్ఛత హీ సాధించుటకు కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించారు. ధన్వాడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి మాట్లాడి స్వచ్ఛత పట్ల అవగాహన కల్పించారు. గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా రికార్డులను తనిఖీ చేసి చేపడుతున్న శానిటేషన్ కార్యక్రమాల వివరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ధన్వాడ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈర్నాల ఉమాదేవి, ప్రభుత్వ ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోషకాలతో కూడిన ఆహారాలు చిన్నారులకు మేలు

*మహాముత్తారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

పోషకాలతో కూడిన ఆహర పదార్థాలతో చిన్నారుల ఎదుగుదలకు తోడ్పడుతుందని అన్నారు. శుక్రవారం మహాముత్తారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పోషణకు సంబంధించిన ఆహర పదార్థాలతో నిర్వహించబడిన దానిని ప్రదర్శించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి కె.విద్యాసాగర్, సిహెచ్‌ఓ రమాదేవి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. పిల్లలకు సరైన పోషణ లోపిస్తే వారియొక్క ఎదుగుదల, వివిధ ఆరోగ్య సమస్యలు సంభవిస్తాయని అన్నారు. కావున ప్రతిరోజు పోషణతో కూడిన ఆహర పదార్థాలకు సరైన విధంగా తయారు చేసి పిల్లలకు అందించాలన్నారు. పిల్లల పోషకాహరలోపంలో బుద్ధిమాంద్యం, జ్ఞాపకశక్తి, సరైన వయస్సుకు సరైన బరువు రాకుండా చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పి.సుగుణ, పి.రజిత, యన్.సుగుణ, అంగన్‌వాడీ సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# లింగ నిర్ధారణ చట్టరిత్య నేరం

**-డియంహెచ్వో మురళిధర్**

*మహబూబాబాద్,సెప్టెంబర్20,ప్రభాతవార్త:*



లింగనిర్ధారణ చట్టరిత్య నేరం అని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళిధర్ అన్నారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో గర్భస్త పూర్వ, పిండ లింగ నిర్ధారణ చట్టం 1994పై ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి అడ్వైజరి కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ లింగ నిర్ధారణ, బాలికల పట్ల వివక్షత, ఎంటిపి చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గర్భిణీ స్త్రీలు పరీక్షల నిమిత్తం లింగ నిర్ధారణ కోసం అబార్షన్ కోసం అర్హతలేని వైద్యుల వద్దకు వెళ్లి తమ ప్రాణాలకు ప్రమాదం తెచ్చుకొవద్దన్నారు. స్కానింగ్ సెంటర్ల నిర్వహకులు చట్టం నియమాలకు లోబడి పరీక్షలు నిర్వహించాలని ఎవరైనా అప్పటికే అమ్మాయిలను కలిగి ఉండి తిరిగి పుట్టబోయే బిడ్డ ఆడ, మగ అని తెలుసుకోవడానికి వస్తే వారి వివరాలను తెలియజేసి పిహెచ్సి సిబ్బంది తమ పరిధిలోని గర్భిణీ స్త్రీలను ఫాల్అప్ చేయాలన్నారు. అడ్వైజరీ కమిటీ సభ్యులు జిల్లాలో బాలికల నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి క్షేత్రస్థాయి సిబ్బందితో తరుచూ సమావేశాలు నిర్వహించాలన్నారు. చట్టం ఉల్లంఘిస్తున్న వారి వివరాలను 104, 1098, 100కి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వర్రావు, డాక్టర్ సుధీర్రెడ్డి, డాక్టర్ జగదీశ్వర్, సిడిపివో శిరీష, డిపిఆర్వో రాజేంద్రప్రసాద్, వెంకటస్వామి, కె.ప్రసాద్, కెవి రాజు, రామకృష్ణ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## దైద వెంకన్నకు విశిష్టత సేవారత్న పురస్కారం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,సెప్టెంబర్20,ప్రభాతవార్త:*



ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు జిల్లాకేంద్రంలో అమ్మఒడి చారిటబుల్ ట్రస్ట్ 6వ వార్షికోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం కృషిచేసిన కార్యక్రమాలకు గాను మహబూబాబాద్ జిల్లాకు చెందిన హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్నకు విశిష్టత సేవారత్న పురస్కారం వరించింది. ఈ నెల 29న జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ప్రధానం చేయనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అల్లాడి శ్రీనివాస్రావు తెలిపారు. ఈ సందర్భంగా సంఘమిత్ర కుటుంబ సభ్యులతో పాటు తెలంగాణ పర్యావరణ ప్రేమికులు, పలువురు ప్రముఖులు దైద వెంకన్నను అభినందించారు. ఈ మేరకు ట్రస్ట్ చైర్మన్కు దైద వెంకన్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పల్లె దవాఖానాలో హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు

**-డియంహెచ్వో డాక్టర్ మురళిధర్**

*మహబూబాబాద్,సెప్టెంబర్20,ప్రభాతవార్త:*



ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్(పల్లెదవాఖానా)ల్లో ఇక నుండి హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళిధర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఐంఎంఏ హాలులో ఎంఎల్హెచ్పి డాక్టర్లు, ఏఎన్ఎంలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ హెచ్ఐవికి సంబందించిన వివిధ అంశాలతో పాటు టెస్టింగ్ విధానాన్ని చూపించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఐసిటిసిలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ పరీక్షలు అందుబాటులో ఉండగా ఇక నుండి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో కూడా చేయడం జరుగుతుందన్నారు. వివిధ లైంగిక సంబందిత వ్యాదులను వివరించి హైరిస్క్ గ్రూప్లు, గర్భిణీ స్త్రీలకు తగిన కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వర్రావు, డాక్టర్ సుధీర్రెడ్డి, ప్రోగ్రాం ఇంచార్జ్ జ్యోతి, కౌన్సిలర్ రమేష్, కెవి రాజు, రామకృష్ణ, సారయ్య, పల్లెదవాఖానా వైద్యులు, ఎంఎల్హెచ్పిలు పాల్గొన్నారు.

## పంటసాగు వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల**

*కురవి,సెప్టెంబర్20,ప్రభాతవార్త:*

రైతులు సాగుచేస్తున్న పంటల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పంట నమోదు పరిశీలనలో భాగంగా మండలంలోని నల్లెల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణమాఫి కొరకు కుటుంబ నిర్ధారణకు అర్హులైన రైతులకు వెంటనే ఫ్యామిలీ గ్రూపింగ్ చేయాలని మండల వ్యవసాయ అధికారిని ఆదేశించారు. రైతులు వరినాట్లు వేసి నెలరోజులు దాటినందున రెండో దఫా యూరియా, 25కేజిల పోటాష్ ఎకరాకు చల్లుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నర్సింహరావు, ఎఈవో రాజేశ్వరి, వీఆర్ఏ గౌస్పాషాలు పాల్గొన్నారు.



## పరిశుభ్రతతోనే వ్యాదులను నివారించవచ్చు

**-ప్రాథమిక వైద్యాధికారి రవి**

*మరిపెడ,సెప్టెంబర్20,ప్రభాతవార్త:*



వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాదులను నివారించవచ్చని మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో జనవికాస సంస్థ ఆధ్వర్యంలో శ్రీసత్య లయన్స్ కంటి ఆసుపత్రి చారిటబుల్ ట్రస్ట్, ప్రథం ఎడ్యుకేషన్ వారి సహకారంతో ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసి 180మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాదులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్గునియా వంటి వ్యాదులతో విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రతి ఒ క్కరు కంటి పరీక్షలు నిర్వహించుకొవాలని, నయనం ప్రదానం అన్నారు. మానవ శరీర భాగంలో కంటికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సీజనల్ వ్యాదులతో ప్రజలు బాధపడుతున్న సమయంలో ఉచిత వైద్యశిభిరాలు ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ వైద్య శిభిరంలో ఐ స్పెషలిస్ట్ డాక్టర్ లయన్ రెడ్డినాయక్, బాలునాయక్, మోహన్నాయక్, అఖిల్, శ్రీహరిసింగ్, సరిత, లక్ష్మణ్, సురేష్, జుజ్జూరి ఉపేంద్ర, డొనికెన ఉపేంద్ర, ఏఎన్ఎంలు హుస్సెన్బి, మోహినమ్మ, ఆశా కార్యకర్తలు జ్యోతి, రమాదేవి, నీల, అంగన్వాడి టీచర్లు విజయ, నవనిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అదిరోహించాలి

**-వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రసిడెంట్ రవిచంద్రన్**

*మరిపెడ,సెప్టెంబర్20,ప్రభాతవార్త:*

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రసిడెంట్ ఆర్.రవిచంద్రన్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని సీతరాంపురం ప్రైమరీ స్కూల్, వాసవిక్లబ్ ఆర్.రవిచంద్రన్ గారిచే బాత్రూంల్లో వాటర్ సప్లై కోసం వాటర్ ట్యాంకుకు నల్లా కనెక్షన్లు ఏర్పాటు చేసి ప్రారంభించారు. అదేవిధంగా విద్యార్థులకు నోట్బుక్స్, పెన్నులు, పేద మహిళలకు చీరలు వితరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు వారి పిల్లలకు ఎల్లవేళలా చేదోడువాదోడుగా ఉంటూ మా వంతు ఆర్థికసాయం చేస్తామని తెలిపారు. పేదల కోసం మరిన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి ఇటీవల వర్షాలకు నష్టపోయిన పేదలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ గవర్నర్ గంపా సాంబమూర్తి, వాసవిక్లబ్ అధ్యక్షుడు గర్రెపల్లి వెంకన్న, నాగేశ్వర్రావు, సురేష్, భద్రయ్య, కిరణ్, రాంబాబు, జానకిరాములు, మంజులదేవి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలను ప్రభుత్వం మానుకోవాలి

**-సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు డిమాండ్**

*మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్20,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో మార్పులు చేస్తూ అంగన్వాడి కేంద్రాలను నిర్వీర్యం చేసే కుట్రలకు రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతుందని వెంటనే అట్టి నిర్ణయాన్ని మానుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా పిడి కార్యాలయంలో అధికారి రాజుకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యావ్యవస్థలో మార్పులు చేస్తామనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ద్వారా ఐసిడిఎస్కు, అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్కు ఉపాధి ప్రశ్నార్థకమవుతుందన్నారు. ఇది నూతన విద్యావిధానం చట్టం అమల్లో భాగమని ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని దీనిపై జూలై21న రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందజేశామని గుర్తుచేశారు. ఐసిడిఎస్ అంటే మాతా శిశుమరణాలను, పోషకాహార లోపాన్ని తగ్గించడం, డ్రాపౌట్లను తగ్గించడం లక్ష్యమని అన్నారు. 2020లో కేంద్రప్రభుత్వం తెచ్చిన నూతన విద్యావిధానం చట్టాన్ని దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ వ్యతిరేకిస్తున్నారన్నారు. అంగన్వాడి రిటైర్మెంట్ బెనిఫిట్ జీవో నెంబర్ 10 ప్రకారం టీచర్లకు రెండులక్షలు, హెల్పర్కు లక్ష చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బెస్త సంపూర్ణ, స్నేహబిందు, నాయకురాళ్లు తిరుపతమ్మ, స్వరూప, లలిత, సరోజ, నీలాదేవి, పద్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మూడు గ్రామపంచాయతీల ఏకగ్రీవ తీర్మానం

*కురవి,సెప్టెంబర్20,ప్రభాతవార్త:*



మండలం లోని మోద్గులగూడెం గ్రామ పంచాయతీకి సంబందించిన మూడు గ్రామ పంచాయతీల తీర్మానం హైకోర్టులో కేసు కొట్టివేసిన నేపథ్యంలో మూడు గ్రామపంచాయతీకు ఎకగ్రీవ తీర్మాణం చేయడమైందని హైకోర్టు న్యాయమూర్తి రామారావు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివోకు సంబందించిన వివరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్యామల శ్రీనివాస్, ఆలయ ధర్మకర్త గడిల బిక్షపతి, రవి, కోడి రాములు, మాద మల్లయ్య, మాద శ్రీకాంత్, సుమన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### -మరిపెడ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి

మరిపెడ, సెప్టెంబర్20,(ప్రభాతవార్త):



పౌష్టికాహారంతోనే కిశోర బాలికలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని మరిపెడ సెక్టార్ సూపర్‌వైజర్ వి.రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని సీతారాంపురం ప్రాథమిక పాఠశాలలో కిశోర బాలికలకు పోషణ మహోత్సవంలో భాగంగా పోషక పదార్థాల వల్ల కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు ఆకుకూరలతో పాటు పాలు, పండ్లు, గ్రుడ్లు, పల్లిపట్టి, మునగాకు, గోంగూర, రాగులు, సజ్జలు తదితర పోషక పదార్థాలు తీసుకున్నట్లైతే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. సెల్‌ఫోన్‌లతో లాభాల కంటే నష్టాలే అధికంగా ఉన్నాయని పిల్లలు ఫోన్‌లకు దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ పెట్టాలన్నారు. బాలికలు చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులతో మాట్లాడొద్దని, ఎలాంటి ఆపద వచ్చినా వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో చాటింగ్‌లు చేస్తూ మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు కాలనీ అంగన్వాడి టీచర్ కె.శ్రీమతి, మున్సిపల్ పరిధిలోని అంగన్వాడి టీచర్లు రజిని, ఉమారాణి, విజయలక్ష్మి, శ్రీలత, శారధ, హలిమ, రాంబాయి, ఆశా వర్కర్ లలిత తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మెర జీపీ ఓట్లలో ఎల్లమ్మ గడ్డ ఓట్లను తొలగించాలి

పాలకుర్తి, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త :



మండలంలోని బొమ్మెర జీపీ నుంచి ఓటర్ జాబితాలో ఎల్లమ్మగడ్డ ఓట్లను తొలగించాలని, 2018లో నూతన గ్రామపంచాయతీ ఏర్పాటులో భాగంగా ఎల్లమ్మగడ్డ తండాను అయ్యంగారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో కలుపగా మళ్లీ ఈ సంవత్సరం ఓటర్ల చేర్పులు, మార్పుల జాబితాలో బొమ్మెర గ్రామ పరిధిలోకి రావడం జరిగిందని, దానికి సంబంధించిన ఓట్లను బొమ్మెర జీపీ పరిధిలోనుంచి తొలగించి అయ్యంగారి పల్లి గ్రామపంచాయతీ పరిధిలో కలుపాలని కోరారు. ఈకార్యక్రమంలో నల్ల నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ దార శారద శంకరయ్, మాచర్ల ఎల్లయ్య, దేవసాని కృపాకర్, ఎన్నకూస యాకయ్య, జోకు గోపి, గుడికందుల నరేష్, నాని, జంపాల రాజు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో విభాగాల అధిపతుల నియామకం

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త :

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్‌సైన్స్ కళాశాలలోని ఇంగ్లీష్, మాథ్స్, కంప్యూటర్ సైన్స్ విభాగాలకు అధిపతులను నియమిస్తూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో ఇంగ్లీష్ విభాగానికి జె.చందులాల్, కంప్యూటర్ సైన్స్ విభాగానికి రెహమాన్, గణిత విభాగానికి డా.నాగయ్యను నియమించారు. ఈ పదవిలో వీరు సంవత్సర కాలం కొనసాగుతారని ప్రిన్సిపాల్ తన ఉత్తర్వుల్లోపేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.పుల్లా రమేష్, సహాయక రిజిస్ట్రార్ పెండ్లి అశోక్‌బాబు పాల్గొన్నారు.



## పీహెచ్‌సిలో వైద్యసిబ్బందిని నియమించాలని కోరిన ఎమ్మెల్యే కోరం

గార్ల, సెప్టెంబర్20 (ప్రభాతవార్త):



గార్లమండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులు లేక మండల ప్రజలు ఇబ్బందులకు గురిఅవు తున్నారని వైద్యసిబ్బందిని నియమించాలని ఇల్లందు నియోజక వర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య కోరారు. హైదరాబాద్‌లో క్రిస్టియానో జెడ్‌చొంగు, ప్రభుత్వ కార్యదర్శి, వైద్యఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ,లను శుక్రవారం ఆయన గార్లమండల సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, లతో కలిసి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక సిహెచ్‌సిలో వైద్యులు, వైద్యసిబ్బందిని నియమించాలని ఈసందర్భంగా వినతిపత్రం అందించి వారిని కోరారు. అనంతరం ఇంధనశాఖ, తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి డి రోనాల్డ్ రోజ్ ఐఏఎస్‌ను కలిసిమండల పరిధిలోని సత్యనారాయణపురం లోనివిద్యుత్ సబ్‌స్టేషన్ సేవలను పునరుద్దించాలని కోరుతు వినతి పత్రం అందించారు. వినతికి స్పందించి సత్వరమే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్‌పార్టి నాయకులు, తదితరులు వారి వెంట ఉన్నారు.

## సమగ్ర సస్యరక్షణతో అధిక దిగుబడులు సాధించాలి

గార్ల, సెప్టెంబర్20 (ప్రభాతవార్త):



మిర్చిపంటల్లో సమగ్ర పోషక యాజమాన్య పద్దతులతో పాటు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా రైతులు అధిక దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో మిర్చిపంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రసాయన ఎరువులు మోతాదుకు మించి వాడరాదని, కాంప్లెక్స్ ఎరువులను ఆఖరిదుక్కిలో మాత్రమే వినియోగించాలని సూచించారు. సూక్ష్మపోషకాలు లోపంతో ఆకులు రంగుమారుతాయని సూక్ష్మపోషకాలను తొలిదశలోనే మొక్కలకు పిచకారి చేయాలన్నారు. జింకు లోపంతో మొక్కలు ఇతర పోషకాలను గ్రహించలేవని, దీంతో పంటదిగుబడి తగ్గుదలకు అవకాశం ఉంటుందని వెంటనే జింకును ఫోలియర్ స్ప్రేరూపంలో మొక్కలకు అందించాలని సూచించారు. శాస్త్రసాంకేతిక సలహాల కొరకు మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని రైతులను కోరారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గార్ల గౌడసంఘం

గార్ల, సెప్టెంబర్20 (ప్రభాతవార్త):



గార్లమండల కల్లుగీత కార్మిక సంఘం ఆద్వర్యంలో పిసిసి సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్ర శ్రీరాంయాదవ్ ద్వారా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి రాష్ట్ర అధ్యక్షులు బొమ్ము మహేష్‌కుమార్ గౌడ్, లను వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా సంఘం పుష్పగుచ్చాలు అందించి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఏజన్సిప్రాంతాలలో కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ సంక్షేమపథకాలను వర్తింపచేయాలని వినతి పత్రం అందించి కోరారు. మైదానప్రాంతాలలోని మాదరిగానే ఏజన్సి ప్రాంతాలలో ఇన్సూరెన్స్, పెన్షన్ సౌకర్యాలను, కల్పించాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న కాటమయ్య కిట్లు, మోపైడు వాహనాలను అందించాలని ఈసందర్భంగా కోరారు. ఈకార్యక్రమంలో గార్ల గౌడసంఘం అధ్యక్షులు తోడేటి శ్రీనివాస్‌గౌడ్, మోత్కూరి సమ్మయ్యగౌడ్, పార్టి మండల కార్యనిర్వాహక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణగౌడ్, సంఘం పెద్దలు తోడేటి విజయరాముడు, మందారవిగౌడ్, కొత్తకొండ కుమార్‌గౌడ్, గాజుల ఐలయ్యగౌడ్, కత్తివెంకన్నగౌడ్, కత్తిశివగౌడ్, తదితరులు వారి వెంట ఉన్నారు.

# తొర్రూరు వార్త

## తండ రొడ్డు శిలాఫలకానికే పరిమితమైంది : బిజేవైఎం

నెల్లికుదురు, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త



మండలంలోని కునాయికుంట తండా రోడ్డు శిలాఫలకానికే పరిమితమైందని తెలంగాణ రాష్ట్ర యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి మదన్‌లాల్ అన్నారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.... మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న కునాయికుంట తండ తొర్రూరు,నెల్లికుదురు అర్అండ్‌బి రొడ్డును మంజూరిచేస్తూ గత ప్రభుత్వం ఐటిడిఏ కింద రూ.80లక్షలను కేటాయిస్తూ 2023 అసంబ్లీ ఎన్నికలకు ముందు శంకుస్థాపన చేసినప్పటికి నేటి వరకు రొడ్డు పనులు పూర్తి కాకపోవడం దౌర్భాగ్యం అన్నారు.రొడ్డు పనులను పూర్తి చేయాలని ఐటిడిఏ అధికారులను,రొడ్డు కాంట్రాక్టర్లను ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కనీసం స్పందించలేదన్నారు.కనీసం తండావాసులకు జ్వరం వచ్చినా మండల కేంద్రానికి పోవడానికి వీలులేకుండా పోయిందన్నారు.ఇప్పటికైన అధికారులు స్పందించి రొడ్డుపనులను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అనీల్, వీరన్న, ఈశ్వ, దేవోజీ, అశ్విని,కవిత,సత్య,సాలమ్మ,అంబలి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి పారారైస్ మిల్‌పై టాస్క్‌ఫోర్స్ దాడులు

మరిపెడ, సెప్టెంబర్20,(ప్రభాతవార్త):



మండలంలోని ఎల్లంపేట శివారులో మాజీ మంత్రి రెడ్యానాయక్‌కు చెందిన శ్రీలక్ష్మి పారాబాయిల్డ్ మిల్లుపై రాష్ట్ర సివిల్ సప్లై టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 6కోట్ల 49లక్షల 33వేలు మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి అప్పగించలేదని తేలడంతో మిల్లు యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేయనున్నట్లు సివిల్ సప్లై టాస్క్‌ఫోర్స్ అధికారులు వెల్లడించినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పిడుగుపాటుకు గురైన తల్లి కొడుకు

గార్ల, సెప్టెంబర్20 (ప్రభాతవార్త):



మండలంలో ఆకాలంగా ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి పిడుగుపాటుకు గురై కొడుకు మృతి చెందగా తల్లి తీవ్ర గాయాలపాలైన విషాదసంఘటన మండలంలో శుక్రవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి పాతపోచారం గ్రామానికి చెందిన అల్లం ప్రవీణ్(20), తల్లి కోటేశ్వరి ఇద్దరు కలిసి తమ వ్యవసాయ భూమిలో పనులు చేస్తుండగా అకాలంగా ఉరుములు, మెరుపులతో వర్షం కురుస్తుండటంతో పొలం సమీపంలో ఉన్న చెట్టుకిందకు వెళ్లారు. ఒక్కసారిగా ఉరుము, మెరుపుతో పిడుగు పడటంతో కుమారుడు అపస్మారక స్థితిలో ఉండగా, తల్లి కోటేశ్వరి తీవ్రగాయాలు కాగా కుటుంబ సభ్యులు హుటాహుటీనా ఖమ్మం ఆసుపత్రికి తరలించగా కుమారుడు అప్పటికే మృతిచెందాడని వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు. డిగ్రీ చదువుతున్న యువకుడు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## పారిశుద్ధ్య పనుల ద్వారా సీజనల్ వ్యాధుల నివారణ

గూడూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల జాగ్రత్తగా ఉంటే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని మండల పరిషత్ ప్రత్యేకాధికారి ఎ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్స్, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. శానిటేషన్ నిర్వహణలో ఎంతమాత్రం నిర్లక్ష్యం తగదన్నారు. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పని చేసి



సీజన్ వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. ప్రజల్లో అవగాహన కలించాలన్నారు. అనంతరం గూడూరులోని గిరిజన బాలుర ఆశ్రమోన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులతో మాట్లాడి పలు సూచనలు చేసారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఏజెన్సీ భూముల బదలాయింపు చెల్లదు

కొత్తగూడ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ చుట్టూ నిర్మించ నున్న ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణం కోసం ఏజెన్సీ భూములను బదలాయింపు చేయడం చెల్లదని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల అధ్యక్షులు పూనెం సందీప్ కుమార్ డిమాండ్ చేశారు.కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడ ఏజెన్సీలో పోగుళ్ళపల్లి గ్రామములో 70 ఎకరాల రెవిన్యూ భూమిని అటవి శాఖ కు బదిలీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాహసం చేయడం 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న భూ బదలాయింపు నిషేధ చట్టం 1/70 చట్టం మరియు పెసా చట్టాలకు వ్యతిరేకం అని అన్నారు.5వ షెడ్యూల్ ప్రకారం ఏజెన్సీ ప్రాంత చట్టాలకు అధిక మించే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు గానీ,అధికారులకు గానీ లేదని అన్నారు.భారత రాజ్యాంగం ప్రకారం ప్రత్యేకమైన హక్కులు,చట్టాల ను పాలకులు,అధికారులు బాధ్యతగా అమలు చేయవలసి ఉందని,చట్టాలకు వ్యతిరేకంగా పని చేయడం తగదని రెవిన్యూ డిపార్ట్ మెంట్ గానీ,ఫారెస్ట్ అధికారులు ముందిగా పెసా గ్రామ సభల తీర్మాణం లేకుండా ఏజెన్సీలో ఇష్టాను సారంగా భూ బదలాయింపు చేయడం చట్ట వ్యతిరేకం అనే విషయాన్ని అధికారులు గమనించాల అన్నారుమల్లెల సారయ్య,ఈక వెంకన్న,ఈక యాకబాబులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల ఆధ్వర్యంలో శ్రీమంతాలు

గూడూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



మండలంలోని బొద్దుగొండ, గూడూరు గ్రామపంచాయతీ కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా బొద్దుగొండ రైతు వేదికలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బొద్దుగొండ, కొల్లాపురం, జగన్నాయకులగూడెం, ఎర్రకుంటతండా అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రాశన కార్యక్రమాలు నిర్వహించారు. పోషకాహార ప్రాధాన్యత గురించి వివరించారు. అదేవిధంగా గూడూరు పడమర కేంద్రంలో గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గర్భిణీలకు శ్రీమంతాలతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమాల్లో సిడిపిఓతో పాటు సూపర్‌వైజర్లు శ్యామలదేవి, కళావతి, కోఆర్డినేటర్ చైతన్య, అంగన్వాడీ టీచర్లు భారతి, భవాని, అనూష, పూలమ్మ, రాధ, మంగమ్మ, రమ, సరోజ, సుశీల, భారతి, రమణమ్మలతో పాటు వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఎరువులు విక్రయించాలి

గూడూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



ఎరువుల డీలర్లు తమ దుకాణాల ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులనే విక్రయించాలని, ప్రభుత్వ నిబంధనలకు లోబడి వ్యవహరించాలని ఎడిఎ శ్రీనివాస్‌రావు కోరారు. స్థానిక రైతువేదిక భవనంలో మండలంలోని ఎరువుల డీలర్లతో శుక్రవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. ఎరువులను ఈపాస్ యంత్రాల ద్వారానే విక్రయించాలని, బిల్ బుక్‌లు, రిజిస్టర్లు అప్‌డేట్‌గా ఉంచుకోవాలని, పెండింగ్ వివరాలను క్లియర్ చేయాలని ఆదేశించారు. దుకాణాల వద్ద స్టాకుబోర్డులు విధిగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ పాల్గొన్నారు.

## దళితబంధు లబ్ధిదారులకు ధృవపత్రాలు ఇవ్వాలి

గంగారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



గంగారం మండలంలో రెండవదశ దళితబంధు పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు ప్రభుత్వం ధృవీకరణ పత్రాలు అందజేయాలని సదరు లబ్ధిదారులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శుక్రవారం గంగారం ఎంపిడిఓకు వినతిపత్రం అందజేసారు. ఖమ్మం జిల్లా చింతకానిలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇటీవల అక్కడి దళితబంధు రెండవ విడత లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేసిన విధంగానే ఇక్కడ కూడా అందజేయాలని వారు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో దుర్గం నారాయణ, సాంబయ్య, మురళి, జనగం వెంకన్న, సతీష్, శోభన్, సమ్మయ్య, పాపయ్య, యాకయ్య, యాకాంబ్రం, శ్రీనివాస్, నారాయణ, స్వామి, ప్రభాకర్, భిక్షం పాల్గొన్నారు.

## పిడిఎస్‌ఎస్ సేవా సంస్థ నోట్‌బుక్స్ పంపిణీ

కేసముద్రం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని కోరుకొండపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పిడిఎస్‌ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో వాటర్ బాటిల్స్, నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్ల బహూకరించారు. సేవాసంస్థ అధ్యక్ష, కార్యదర్శులు బనిశెట్టి వెంకటేష్, విజయల ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. విద్యార్థుల మధ్య పుట్టినరోజు వేడుక నిర్వహించి మిఠాయిలు కూడా పంచిపెట్టారు. ఈ సందర్భంగా స్వచ్ఛం సంస్థ ప్రతినిధులతో పాటు విద్యార్థులందరూ నాగేశ్వర్‌రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నల్ల శ్రీనివాస్‌తో పాటు భూలోకరెడ్డి, మేడి ఉపేందర్, చిరుత వెంకటేశ్వర్లు, బాల్నె దూడయ్య, మాంకాల సారయ్య, మన్నెం శ్రీహరి, పుల్లెంల శ్రీధర్, దేవరాజ్, ఉపాధ్యాయులు రాజన్న, శ్రీనివాస్, రఘుప్రసాద్ పాల్గొన్నారు.

## పిఆర్టీయు మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నిక

కేసముద్రం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



పిఆర్‌టియు కేసముద్రం మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం నిర్వహించారు. మండలంలోని విలేజ్ కేసముద్రం హైస్కూల్‌లో ఈ ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. మండలశాఖ అధ్యక్షుడిగా గోపాల శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా బీరం జనార్ధన్‌రెడ్డి, అసోసియేటెడ్ అధ్యక్షుడిగా బండారు హరికృష్ణ, ఉపాధ్యక్షురాలిగా ఒరుగంటి పద్మశ్రీ, కార్యదర్శులుగా కర్పూరపు సురేష్, కస్తోజు అరుణలను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన కళ్లెం వెంకట్‌రెడ్డి, రాచకొండ ఉపేందర్‌లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా అధ్యక్షుడు సంకభద్రినారాయణ మాట్లాడుతూ ప్రతి సభ్యుడు సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పని చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్టీయు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డి, మండల నోడల్ అధికారి జగన్మోహన్‌రెడ్డి, ఇనుగుర్తి మండల అధ్యక్ష, కార్యదర్శులు సూరం భాస్కర్‌రెడ్డి, పెరుమాండ్ల రమేష్, రాష్ట్ర నాయకులు కాలేరు యాదగిరి, రాపోలు యాకయ్య, బండారు నరేందర్‌లతో పాటు కుర్నా హరినాథ్, వీరస్వామి, వీరభద్రయ్య, రమేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో పోషణ్ అభియాన్

కేసముద్రం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

మండలంలో శుక్రవారం ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాశన, అక్షరాభ్యాస వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శిరీష, వైద్యాధికారి కిషోర్, సూపర్‌వైజర్ పద్మావతి, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.




## హైస్కూల్ పూర్వ సిబ్బందికి వీడ్కోలు

గూడూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



గూడూరు బాలుర ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన వారికి, పదవీ విరమణ చేసిన వారికి శుక్రవారం ఆ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ పాఠశాలలో గతంలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించిన టి.నిర్మల, సబార్డినేట్‌గా విధులు నిర్వహించిన ఎ అరుణ మూడు మాసాల క్రితం జరిగిన సాధారణ బదిలీల్లో వేరే ప్రాంతాలకు వెళ్లారు. అదేవిధంగా పాఠశాల నైట్‌వాచ్‌మన్‌గా పని చేసిన గుండెబోయిన సాంబయ్య(సైకిల్ సాంబయ్య) గత నెల పదవీ విరమణ చేసారు. కాగా శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అదేవిధంగా కొత్తగా పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులను కూడా సన్మానించి స్వాగతించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంతో పాటు స్టాఫ్ సెక్రెటరీ జి శ్రీనివాస్, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

గూడూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



రాష్ట్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టిఎస్‌యుటిఎఫ్ కీలకపాత్ర పోషిస్తున్నదని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి సురేందర్ అన్నారు. సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని దామరవంచ గిరిజన గురుకుల విద్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం ఈనెల 18 నుండి సంఘం గురుకులాల జెఎసి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు దశలవారీ పోరాటాలకు శ్రీకారం చుట్టిందని, ఈనెల 28 వరకు కొనసాగే ఈ పోరాటంలో భాగంగా అదేరోజు హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. గురుకులాల్లో పని చేస్తున్న గెస్ట్ టీచర్లకు వేతనాలను వెంటనే పెంచాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి, వెంకటరమణ, అంబేద్కర్, బాలాజీ, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఉపాధ్యాయుల సహకారం

గూడూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ఇటీవల పలుచోట్ల ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు వారిని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ నిధులు అందుబాటులో లేకున్నా ఇందుకొరకు తమ స్వంత డబ్బు వెచ్చించి ఆదర్శంగా నిలుస్తున్నారు. మండలంలోని రాజనపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను ఆకట్టుకునే చర్యలు చేపడుతున్నారు. వారం రోజుల క్రితం ఆ పాఠశాలకు చెందిన ఓ ఉపాధ్యాయురాలు హిందీ భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు బహూకరించగా మరో ఉపాధ్యాయుడు ఎండి యాకూబ్ తన స్వంత డబ్బు వెచ్చించి ఖరీదు చేసిన బెల్టు, బెల్టులు, ఐడి కార్డులు విద్యార్థులకు శుక్రవారం అందజేసారు. అంతేకాకుండా పాఠశాల ఉపాధ్యాయులందరు కలిసి పాఠశాల గోడలకు విద్యార్థులకు విద్యా బోధనలో ఉపయోగపడే తైల చిత్రాలను వేయించి తమ ప్రత్యేకతను చాటుకున్నారు. విద్యార్థులను పాఠశాలకు రప్పించేందుకు వారు చేస్తున్న ఈ ప్రయత్నాలు అభినందనీయం. బెల్టు బెల్టుల పంపిణీ కార్యక్రమంలో హెచ్‌ఎం రాంలాల్, ఉపాధ్యాయులు చైతన్య, వసుంధర, రాంబాబు, యాకుబ్, విజయ, నర్సయ్య పాల్గొన్నారు.



# రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మరిపెడ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**
ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యసిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ వసతిగృహం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన అందించాలని మెనూ ప్రకారం భోజనం వసతి కల్పించాలన్నారు. మరుగుదొడ్ల పరిశుభ్రత పాటించాలని, విద్యుత్ నిరంతరం ఉండేవిధంగా చూసుకోవాలని వసతి గృహాల్లో డైనింగ్‌హాల్స్, కిచెన్, స్టడి రూమ్ శుభ్రత పాటించాలన్నారు. క్రమం క్రమం తప్పకుండా పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని డాక్టర్‌ని ఆదేశించారు. విద్యార్థుల యొక్క హెల్త్ ప్రొఫైల్ పరీక్షిస్తూ ఉండాలని సంబంధిత ప్రిన్సిపల్, వార్డెన్‌లను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, హెల్త్ సబ్‌సెంటర్స్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. జ్వరం ఇంటింటి సర్వే నిర్వహించి సీజనల్ వ్యాదులైన మలేరియా, డెంగ్యూ, తదితర వ్యాదులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కమ్యూనిటి హెల్త్ సెంటర్స్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలన్నారు. పౌష్టికాహారం లోపం కలిగిన శ్యామ్ పిల్లలకు బాలామృతం పౌష్టిక ఆహార పదార్థాలు అందించి మ్యామ్ లోకి తీసుకరావడానికి వైద్యఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ సిబ్బంది షెడ్యుల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాలు, మున్సిపల్ పరిధిలో శానిటేషన్, ఫాగింగ్, తడి, పొడి చెత్త వేరుచేసి సెగ్రిగేషన్ చేయాలని, సీజనల్ వ్యాదులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వైద్యపరీక్షలకు వచ్చిన తాళ్ల ఊకల్‌కు చెందన శరణ్యతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ నిర్వహణ, సీజనల్ వ్యాదుల నియంత్రణ, వసతి గృహాల తనిఖీలు తదితర కార్యక్రమాలపై ప్రత్యేక అధికారులను నియమించి జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్థిదిద్దుటకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట తొర్రూరు ఆర్డీవో నర్సింహరావు, తహశీల్దారు సైదులు, ప్రిన్సిపల్ మాధవి, హరిసింగ్ రాథోడ్, మెడికల్ ఆఫీసర్ రవినాయక్, అధికారులు ఉన్నారు.





# బాలల సంరక్షణ కేంద్రాలు కనీసన ప్రమాణాలు పాటించాలి

## సంరక్షణ కేంద్రాల తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**హన్మకొండ, బ్యూరో- ప్రభాతవార్త:**
జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలు(చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్) కనీస ప్రమాణాలు పాటించాలన అదనపు కలెక్టర్(రెవిన్యూ) ఏ.వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం రోజున కలెక్టరేట్ మినీకాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ బాలాల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం జిల్లా సంక్షేమ అధికారి బి.రాజమణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వహకులు ఆశ్రయం పొందుచున్న బాలబాలికలకు వసతి, భోజనం, విద్యా, వైద్యంతో పాటు సరైన వసతులు కల్పించాలని అత్యవసర పరిస్థితుల్లో తీసుకుబోయే చర్యల గురించి వివిధ శాఖల టోల్ ఫ్రీ నెంబర్లను డీస్లే చేయాలని సూచించారు. ఈ నెల 23 నుంచి 28 వరకు జిల్లాఓలని ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను అదనపు కలెక్టర్, ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేయనున్నట్లు తెలియజేశారు. ఈలోగా ఆయా సంస్థలు కొత్తగా ఏర్పాటు చేయబోయే సంస్థలకు వారి కనీస ప్రమాణాలు సంతృప్తికరంగా ఉండాలని, లేనిచో ఇన్స్పెక్షన్ కమిటీ ఇచ్చే నివేదిక ప్రతిపాదికపై తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా.కే.లలితాదేవి, మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక వైద్య ఆరోత్య కేంద్రాల అధికారులకు సమాచారం అందించి బాలల సంరక్షన కేంద్రాల బాలబాలికలకు హెల్త్ ప్రొఫైల్ నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సందసాని, రాజేంద్రప్రసాద్, జిల్లా బాలల పరిరక్షణ ఇంచార్జి అధికారి ఎస్ ప్రవీణ్‌కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం. మౌనిక శిశు గృహ మేనేజర్ డీ. నగేష్, జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, సోషల్ వర్కర్లు జి. సునీత, ఎన్. చైతన్య, కౌన్సిలర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు రికార్డుల పత్రాల అప్‌లోడ్‌ను వేగవంతం చేయాలి

## శాశ్వత భవన నిర్మాణానికి చర్యలు..

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**జనగామ టౌన్, ప్రభాతవార్త :**
జనగామ జిల్లాకేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా శుక్రవారం జిల్లాకేంద్రంలోని గిర్నిగడ్డలో ఉన్న తహసీల్దార్ కార్యాలయం, జిల్లా గ్రంథాలయం, ఎయిడెడ్ పాఠశాలను కలెక్టర్ రిజ్వాన్‌భాషా సందర్శించి నిర్వహణ పనితీరును పరిశీలించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూరికార్డు పత్రాలను అప్‌లోడ్ చేస్తున్న కార్యక్రమ ప్రక్రియను పరిశీలిస్తూ నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. జిల్లా ల్యాండ్ రికార్డ్స్ ప్రోగ్రాం ద్వారా లాండ్ రికార్డ్స్ స్కానింగ్ ప్రక్రియను పైలట్ ప్రాజెక్టు కింద మొదట జనగామ మండలంను తీసుకొని మొదలు పెట్టడం జరిగిందని, ప్రతీరోజు రెండువేల పత్రాలను స్కానింగ్‌చేస్తూ ఇప్పటివరకు నలభైశాతం పూర్తిచేశామని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్‌రెడ్డి కలెక్టర్‌కు వివరించారు. పనితీరును మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని, త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్‌ను కలెక్టర్ ఆదేవించారు. అదే కార్యాలయంలో ఉన్న ట్రెజరీ గదులను పరిశీలిస్తూ వెంటనే పరిశుభ్రం చేయించి కార్యాలయ సిబ్బందికి వినియోగించాలన్నారు.

**శాశ్వత భవన నిర్మాణానికి చర్యలు..:**
గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో తాత్కాలికంగా అనుకూలమైన భవనాలను గుర్తించి నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ పాఠకులతో మాట్లాడుతూ యువత లక్ష్యంతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని, గ్రంథాలయానికి తాత్కాలిక భవనం ఏర్పాటుచేస్తామని, శాశ్వత భవనం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**విద్యార్థులు టెన్ జీపీఏ సాధించాలి..:**
అనంతరం ఎయిడెడ్ పాఠశాలను కలెక్టర్ రిజ్వాన్‌భాషా సందర్శించారు. ఈసందర్భంగా మధ్యాహ్న భోజన నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. వంటశాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. బిల్లులకు సకాలంలో పేమెంట్ వస్తుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకన్న, ఈడీఎం గౌతమ్‌రెడ్డి, డీటీ.జగన్‌నాయక్, ఎయిడెడ్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శోభాకిరణ్, గ్రంథాలయం నిర్వాహకుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# బుస్సాపురంలో ఓటరు జాబితా సర్వే కార్యక్రమం

## ఎన్నికల ప్రత్యేక అధికారి బోయపాటి చెన్నయ్య

**గోవిందరావుపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఓటర్ జాబితా కార్యక్రమంలో శుక్రవారం నాడు బుస్సాపూర్ గ్రామలో ప్రభుత్వ ఆదేశానుసారం డిప్యూటీ కలెక్టర్ మరియు ఎన్నికల ప్రత్యేక అధికారైన బోయపాటి చెన్నయ్య ఆధ్వర్యంలో బూస్సపూర్ గ్రామంలో ఓటరు జాబితా సవరణ నిమిత్తం అధికారులు చేస్తున్న ఇంటింటి సర్వేను పరిశీలి ంచి, బుస్సాపూర్ గ్రామస్తులకు ఓటర్ జాబితాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల రెవెన్యూ అధికారి సృజన్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ షహరాజ్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సుధాకర్, ఉపాధ్యాయులు, కనతల నాగేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

వరంగల్ : వరంగల్ క్రైమ్, వరంగల్ విద్యా, వైద్యం,
ఖిలా వరంగల్, మామునూరు, వర్ధన్నపేట, గీసుగొండ.
హన్మకొండ : హన్మకొండ టౌన్, ఖాజీపేట, దామెర,
ధర్మసాగర్, వేలేరు, ఆత్మకూరు.

వార్త

సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

## ఉపాధ్యాయుల సేవలు మరువలేనిది.

తొర్రూరు,సెప్టెంబర్ 20,(ప్రభాతవార్త,



సమాజంలో ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు.సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినంను పురస్కరించుకొని గురుపూజోత్సవం సందర్భంగా టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు లయన్ చింతల సురేష్ అధ్యక్షతన తొర్రూరు, పెద్దవంగర,దంతాలపల్లి,నెల్లికుదురు,నర్సింహులపేట మండలాలలో పని చేస్తున్న విద్యా బోధనతో పాటు పిల్లల కోసం వివిధ రకాలుగా కృషి చేస్తున్న వినూ వినూత్నంగా ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ దంపతులను మండల ఆఫీసర్ల సలహాల మేరకు ఎంపిక చేసి 8 మంది దంపతుల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని అన్నారు.ఇమీడియట్ పాస్ట్‌గ డిస్టిక్ గవర్నర్ లయన్ ఎన్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ విడిజి కె.చంద్రశేఖర్ ఆర్య,ఎస్ విడిజి ఎన్.సుధాకర్ రెడ్డి,పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్స్ కె.రాజేందర్ రెడ్డి,టీ.లక్ష్మి నరసింహారావు,జిల్లా జిపిటి సభ్యులు,తొర్రూరు,పెద్దవంగర మండల ఎంఎన్ఓ ఎం.బుచ్చయ్య,బుదారపు శ్రీనివాస్,క్లబ్ జెర్సీ ఆర్.శ్రీదేవి,ఎస ్బ్యూసి కోఆర్డినేటర్ వి.శారదా,క్లబ్ కోశాధికారి ఎద్దు వెంకన్న చార్టర్ ప్రెసిడెంట్ సూరం ఉపేందర్ రెడ్డి,పూర్వ అధ్యక్షులు రాయపల్లి యాకయ్య,పి.వినోద్ రెడ్డి,పోగ్రాం చైర్మన్ పి వేణుమాధవ్ రెడ్డి,ప్రోగ్రాం కో చైర్మన్ డి.కిషన్ నాయక్,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సేవ కోసం ఆర్యవైశ్యులు కృషి చేస్తారు

తొర్రూరు,సెప్టెంబర్ 20,(ప్రభాతవార్త,

ప్రజల సేవ కోసం ఆర్యవైశ్యులు కృషి చేస్తారని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఆర్ రవిచంద్రన్ అన్నారు.శుక్రవారం డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న కార్య క్రమాలు ప్రశంసనీయమని అన్నారు.వాసవి క్లబ్ సిల్వర్ స్టార్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో పట్టణ శివారు బిసి తండ వద్ద లక్ష ఇరువై వేలతో బస్‌షెల్టర్‌ను ప్రారంభించారు.పట్టణంలోని ఎస్సీ కాలనీ,అవతాపురం పాఠశాలలో విద్యార్థులకు టై,బెల్ట్‌లు,ప్యాడ్స్ ,నోటుపుస్తకాలు,75 వేల విలువ గల వస్తువులు అందించారు.అదే విధంగా యతిరాజరావు పార్క్ ఎస్సీ కాలనీ పాఠశాలలో సాయిమల్టీ దవాఖాన వద్ద 10 సిమెంట్ బెంచీలు వితరణ చేపట్టారు.20 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.మొత్తం 2 లక్షల 50 వేల విలువ గల సేవ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.వాసవి క్లబ్ సభ్యులు సమాజంలోని ప్రజలకు విస్తృతమైన సేవలు అందించడం అభినందనీయమన్నారు.క్లబ్స్ ఏర్పాటు చేసుకొని సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు మరింత చేరువ కావలని సూచించారు.గత సంవత్సర కాలంగా క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన విస్తృతమైన సేవలను ఆయన ప్రశంసించారు.ఆర్థికంగా సహాకారం అందించిన సభ్యులను అభినందించారు.క్లబ్ ఆధ్వర్యంలో విద్యా కమిటి పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ గవర్నర్ గంప సాంబమూర్తి,ప్రధాన కార్యదరి ్ వడియాల నూతన్ కుమార్,కోశాధికారి నాగభూషణం,కిషోర్,సత్యనారాయణ,గౌరి శంకర్,నవీన్ కుమార్,రామ ఉపేందర్,రామ్మూర్తి,మచ్చ సురేష్, సోమయ్య, గాయత్రి, సాయితేజ, అఖిల్, నిఖిల్,రాంబాబు,వెంకటరమణ,రాము,రవి,క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

తొర్రూరు,సెప్టెంబర్ 20,(ప్రభాతవార్త,



ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండలంలోని పతే ్తపురం, మాటేడు, చెర్లపాలెం, చీకటాయపాలెం,హరిపిరాల పాఠశాలలో టిపీటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావల్సిన డీఏలను వెంటనే విడుదల చేయాలని పీఆర్‌సిని,అమలు చేయాలని కేజీబివి ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొండం జనార్ధన్,కొలుపుల శ్రీనివాస్,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సూరం ఉపేందర్ రెడ్డి,సంపత్, సబిహాభాను, జ్యోతి, యాకన్న, బాలు,శ్రీనివాస్,యాక మధు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మ గుడికి నూతన స్టీరింగ్ కమిటీ ఎన్నిక

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయ నూతన స్టీరింగ్ కమిటీను శుక్రవారం జరిగిన గ్రామసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి దేవాలయ నిర్వహణ కమిటీని ఎంపిక చేసే బాధ్యత స్టీరింగ్ కమిటీ సభ్యులు తీసుకునే వారు. గతంలో ఉన్న స్టీరింగ్ కమిటీ సభ్యుల్లో ఇద్దరు సభ్యులు అనారోగ్యంతో మృతిచెందడం, మరో ఇద్దరు వయో వృద్ధులు కావడం వల్ల నూతన స్టీరింగ్ కమిటీ ఎన్నిక అనివార్యమైంది. శుక్రవారం గత స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు యలమంచి రవికుమార్ అధ్యక్షతన గ్రామస్తుల సమక్షంలో జరిగిన సమావేశంలో నూతన స్టీరింగ్ కమిటీ సభ్యులను గ్రామస్తులు ఎన్నుకున్నారు. నూతన స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడిగా యలమంచి రవికుమార్, సభ్యులుగా కెల్లా వేణుగోపాల్, దల్లి అప్పలరెడ్డి, కొత్తూరి సీతారామారావు, ముసలి రాంబాబులను ఎన్నుకున్నారు. అలాగే గౌరవ ఆహ్వాన సభ్యులుగా ఎం.డీ.హలీంఖాన్, కొడాలి లోకేష్‌బాబు, గొట్టిముక్కల సీతారామరాజులను కూడా ఏకగ్రీవంగా గ్రామసభలో ఎన్నుకున్నారు. ఆలయ అభివృద్ధికి నూతనంగా ఎన్నుకున్న స్టీరింగ్ కమిటీ పూర్తి బాధ్యతతో తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తామని, నూతన కమిటీ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు. అలాగే గతంలో ఆలయ అభివృద్ధికి కృషి చేసిన గత స్టీరింగ్ కమిటీ సభ్యుడు, వయోవృద్ధుడు శిరపు వెంకటరమణారెడ్డిని నూతనంగా ఎన్నుకున్న సభ్యులు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామపెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే

### -లక్ష్మీనగరంలో ఆర్ఎంపీ క్లీనిక్‌లను పరిశీలించిన వైద్యాధికారి పీ.పుల్లారెడ్డి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ము గూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లా రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పీహెచ్‌సీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే కార్య క్రమాన్ని నిర్వహించారు. నీరు నిల్వను తొలగించడం, ఆయిల్‌బాల్స్ వేయడం, హిమోఫాస్ చల్లడం, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. మండల కేంద్రం లక్ష్మీనగరంలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించి సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. జ్వరం వచ్చిన వెంటనే ఆశా కార్యకర్తను కానీ, ఏఎన్ఎంను కానీ, పీహెచ్‌సీను కానీ సంప్రదించాలని ప్రజలకు డా.పుల్లారెడ్డి సూచించారు. లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలో దోమలు వ్యాప్తి చెందకుండా పరిత్రం మందును స్ప్రే చేశారు. అనంతరం లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఆర్ఎంపీ క్లీనిక్‌లను డా.పుల్లారెడ్డి సందర్శించి యాంటీ బయోటిక్స్, ట్రెరియిడ్స్ ఇంజక్షన్స్ ఇవ్వకూడదని, పరిమితికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ఎంపీ వైద్యులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పీహెచ్‌సీ హెల్త్ అసిస్టెంట్ గంగాధర్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు శరీర ధారుడ్యానికి దిక్సూచి

### -ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



భద్రాచలం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మండల స్థాయి పాఠశాల క్రీడలను స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందరర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల మనో వికాసానికి, శరీర ధారుఢ్యానికే కాకుండా జిల్లా, రాష్ట్ర, దేశ ఆరోగ్య దిక్సూచిని తెలుపుతాయన్నారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో మంచి నైపుణ్యం సాధించి దేశ భవిష్యత్తుకు తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన గౌరవ వందనాన్ని ఎమ్మెల్యే, క్రీడల అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి పాఠశాల క్రీడల కన్వీనర్ జి.పద్మజ, మండల క్రీడల ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.రమేష్, బి.వెంకటేశ్వర్లు, జి.శరత్, జి.జాన్సన్, లక్ష్మీనారాయణ, బి.జయబాబు, వివిధ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క జార్జిరెడ్డి -పీడీఎస్‌యూ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :




భారత విద్యార్థి ఉద్యమాలకు పీడీఎస్‌యూ దిక్సూచిలా నిలిచిందని, 50 యేళ్లలో విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ విద్యార్థుల హక్కుల కోసం శాస్త్రీయ విద్యాసాధన, సమసమాజ స్థాపనే ధ్యేయంగా పీడీఎస్‌యూ పోరాడిందని పీడీఎస్‌యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగెలా శివప్రశాంత్ తెలిపారు. శుక్రవారం భద్రాచలం డిగ్రీ కళాశాలలో పీడీఎస్‌యూ 50 వసంతాల స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని పోస్టర్ ఆవిష్కరణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మునిగేలా శివప్రశాంత్ మాట్లాడుతూ . నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతి ఘటన పోరాటాల ప్రేరణతో, కత్తుల వంతెనపై నెత్తిటి కవాతు చేసిన పీడీఎస్‌యూ 50 యేండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎందరో విద్యార్థి రత్నాలైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్‌ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, రంగవల్లి చేరాలు, రమణయ్య, సాంబయ్యలు, తమ వేడి నెత్తురును దార పోశారని గుర్తు చేశారు. పీడీఎస్‌యూ ఆవిర్భావం నాటి నుంచి అధిక ధరలు, అధిక ఫీజులకు వ్యతిరేకంగా, ఆశ్రిత పక్షపాతం అవినీతికి వ్యతిరేకంగా, కుల వివక్షత, మతోన్మాదానికి వ్యతిరేకంగా మహిళలపై దాడులు, సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్మెంట్‌కై, యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై, పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్మెంట్‌కై, యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేపట్టిందని తెలిపారు. ఈ క్రమంలో 50 యేళ్ళ తరువాత కూడా భవిష్యత్తు తరాలకు మరింత ఉత్తేజాన్ని కలిగిస్తూ పీడీఎస్‌యూ పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంఘటితంగా ఉద్యమించాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ పట్టణ నాయకులు ఆలం సంజు, కేసరి సాయి, ప్రవీణ్, ఇర్పా బాలు, భవాని, శ్రీహజ, వైష్ణవి, నవ్య, శైలజ, పాల్గొన్నారు.

